www.flashindianews.com

# ఫ్లాష్ ఇండియా

తెలుగు దినపత్రిక

FLASH INDIA TELUGU DAILY

RNI NO.APTEL/2010/33229

సంపుటి : 17 | సంచిక : 130 | బుధవారం 24.06.2026 | ఎడిటర్ : కొమరాజు శ్రీనివాసులు | పేజీలు : 08 | వెల రూ : 2/-



విలేకరులు కావలెను

18 సం॥ లుగా వెలువడుతున్న "ఫ్లాష్ ఇండియా" తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు,నియోజకవర్గాల, మరియు మండలాల వారీగా విలేకరులు కావలెను..

సెల్ నెంబర్: 9951494039


## సీనియరైతే పదవి ఇవ్వాలా?

న్యాయ సమీక్షకు అతీతం

- జడ్జీల నియామక ప్రక్రియను ఎవరూ ప్రశ్నించలేరు
- సమాచార హక్కు చట్టం కిందకు రాదన్న సుప్రీం కోర్టు
- పిటిషన్పై సంచలన తీర్పు వెలువరించిన న్యాయస్థానం

05







## అమెరికా పౌరసత్వం.. మరింత ప్రియం

- 75 శాతం వరకు ఫీజులు పెంచాలని ప్రతిపాదన
- తక్కువ ఆదాయ వర్గాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన
- పెరిగిన ప్రాసెసింగ్ ఖర్చుల వల్లే పెంపు అంటున్న హోంల్యాండ్ సెక్యూరిటీ.
- ప్రస్తుతం ప్రజాభిప్రాయ సేకరణ దశలో ఉన్న ముసాయిదా
- అమెరికన్ డ్రీమ్‌కు పెరుగుతున్న ధర
- పౌరసత్వ మార్గంలో కొత్త ఆర్థిక అడ్డంకి

02

## అట్టహాసంగా పద్మ పురస్కారాల ప్రదానోత్సవం..



- పద్మ పురస్కారాలతో రాష్ట్రపతి భవన్‌లో వైభవం
- విశిష్ట సేవలకు దేశ అత్యున్నత గౌరవం
- 47 మందికి పద్మశ్రీ పురస్కారాల ప్రదానం
- రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మ అవార్డులు
- టాలీవుడ్ ప్రముఖులకు పద్మశ్రీ గౌరవం
- రాజేంద్రప్రసాద్, మురళీమోహన్‌కు అరుదైన గుర్తింపు


02

విస్తరణకు గ్రీన్ సిగ్నల్.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్చలు సఫలం

ప్రక్రియను వేగవంతం చేసేందుకు 'సమన్వయ కమిటీ'

# రెండో మెట్రోకు.. గ్రీన్ సిగ్నల్!

## హైదరాబాద్ మెట్రో స్వాధీనం



- ఫేజ్-1 స్వాధీనం, ఫేజ్-2 విస్తరణకు కేంద్ర-రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం
- నిధుల సమీకరణ, వాల్యూయేషన్‌పై SBICAPS అధ్యయనం
- అనుమతుల ప్రక్రియ వేగవంతానికి ప్రత్యేక సమన్వయ కమిటీ ఏర్పాటు
- హైదరాబాద్ మెట్రో భవిష్యత్తుకు కీలక నిర్ణయాలు
- రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన ఫలితం..
- హైదరాబాద్ మెట్రో భవిష్యత్తుకు కీలక ముందడుగు

03

**న్యూ ఢిల్లీ :**

హైదరాబాద్ మెట్రో రైలు స్వాధీనం..విస్తరణపై కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రి జ రిపిన చర్చలు ఫలప్రదమయ్యాయి... హైదరాబాద్ మెట్రో ఫేజ్ 1 స్వాధీనం.. ఫేజ్ 2 విస్తరణపై ఉన్న ఆటంకాలను తొలగించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులతో వరుసగా రెండు రోజులు స మావేశమయ్యారు. తొలుత సోమవారం రాత్రి రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్,కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం మంగ ళవారం ఉదయం కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి ఖట్టర్ నివాసంలో ఈ అంశంపై చర్చించారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 1 వాల్యుయేషన్... ఫేజ్ 1 స్వాధీనానికి అవసరమైన రుణ సేకరణ.. రుణ సంస్థ ఎంపిక... మెట్రో ఫేజ్ 2 విస్తరణ.. నిర్మాణ వ్యయం... అందుకు అవసరమైన రుణ సేకరణ అంశాలను అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్ ను నియ మించాలని కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రి ఏకాభిప్రా యానికి వచ్చారు. కన్సల్టెంట్గా ఎస్బీఐ క్యాప్స్ ని ఎంపికచేశారు.



# రైతు వేదికల్లో విత్తన మేళాలు

## మేలురకం సీడ్స్!

- వర్షాభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వ కసరత్తు
- ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులకు ప్రోత్సాహం
- 2,601 రైతు వేదికల్లో ప్రత్యేక విత్తన మేళాలు
- నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడుల లక్ష్యం
- ఒకే వేదికపై రైతులకు విత్తనాల అందుబాటు
- తక్కువ నీటితో అధిక లాభాలపై అవగాహన
- ఎల్నినో ప్రభావానికి చెక్ పెట్టే ప్రయత్నం
- పప్పుధాన్యాలు, నూనెగింజల సాగుపై దృష్టి
- చిరుధాన్యాల సాగుకు ఊతమిస్తున్న ప్రభుత్వం
- రైతులకు శాస్త్రవేత్తల ప్రత్యక్ష సలహాలు
- నానో ఎరువులతో శాస్త్రీయ సాగుకు ప్రోత్సాహం

02

తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుత ఎల్నినో (వర్షాభావ) పరిస్థి తులను దృష్టిలో ఉంచుకొని, తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్స హించేందుకు రాష్ట్రవ్యాప్తంగా వినూత్న చర్యలు చేపట్టింది. అందులో భాగంగా నేటి నుంచి జూన్ 30 వరకు రాష్ట్రంలోని మొత్తం 2,601 రైతు వేదికల్లో ప్రత్యేక విత్తన మేళాలను నిర్వ హించనుంది. "నాణ్యమైన విత్తనం అధిక దిగు బడికి పునాది" అనే లక్ష్యంతో, రైతులకు కావాల్సిన అన్ని రకాల ధ్రువీకరించిన నాణ్యమైన విత్తనాలను ఒకే వేదికపై సరసమైన ధరలకే అందించడానికి వ్యవసాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది.

## సామాన్యుల జేబుకు చిల్లు

### సాగు తగ్గి సరఫరాకు గండి

- భూగర్భ జలాల క్షీణతతో రైతుల వెనుకంజ
- ఇతర రాష్ట్రాలపై పెరిగిన ఆధారపడటం
- దళారుల దెబ్బకు ధరల పరుగు
- రైతు బజార్‌లో ఒక రేటు.. బయట మరో రేటు
- బీన్స్, చిక్కుడు, మిర్చి ధరలకు రెక్కలు
- సామాన్యుల వంటింటిపై భారంగా కూరగాయలు
- ఎల్‌నినో ప్రభావంతో ఉత్పత్తి క్షీణత

02







## కస్టమర్ల ఆరోగ్యంతో ఆటలు..

### 'కంచి కేఫ్', 'కోడికూర చిట్టిగారే' రెస్టారెంట్‌లకు నోటీసులు!

- ఫంగస్ పట్టిన కూరగాయలతో వంటలు
- ఈగలు, బొద్దింకల మధ్య ఆహార తయారీ
- ఓపెన్ డస్ట్‌బిన్లతో దుర్వాసన భరించలేని పరిస్థితి
- లేబుల్స్ లేని ఆహార పదార్థాల స్వాధీనం
- నిబంధనల ఉల్లంఘనలపై అధికారుల ఆగ్రహం
- రికార్డులు లేక రెస్టారెంట్లకు నోటీసులు
- హౌస్‌కీపింగ్‌పై అధికారుల ఆదేశాలు
- మెడికల్ ఫిట్‌నెస్ ధ్రువపత్రాలు గల్లంతు
- పెస్ట్ కంట్రోల్ నిర్వహణలో నిర్లక్ష్యం
- సీలింగ్‌లపై దుమ్ము.. కిచెన్లలో జిడ్డు

05

## మెట్రోపై రేవంత్,కిషన్ డ్రామాలు

- రూ.30 వేల కోట్ల ఆస్తుల కోసం భారీ కుట్ర?
- ఎల్‌అండ్‌టీని బ్లాక్‌మెయిల్ చేశారన్న కేటీఆర్
- ప్రజలపై రూ.14 వేల కోట్ల భారం మోపుతున్నారని ధ్వజం
- మెట్రో విస్తరణపై బీజేపీని నిలదీసిన కేటీఆర్
- ఇచ్చినట్టు కిషన్.. తెచ్చినట్టు రేవంత్!
- ప్రజల దృష్టి మళ్లించే యత్నమంటూ విమర్శలు
- ఎయిర్‌పోర్టు మెట్రో రద్దు చేసినవారే ఇప్పుడు హడావుడి
- మెట్రో రెండో దశకు కేసీఆరే మార్గమంటూ వ్యాఖ్యలు
- మెట్రో భూములపై కన్నేశారని ఆరోపణలు
- రాబోయే రోజుల్లో నిజాలు బయటపడతాయన్న కేటీఆర్

02




## 12 సెంటీమీటర్లు.. జలధార!

- హైదరాబాద్లో క్లౌడ్ బరస్ట్ ఆర్సీపురం, చందానగర్లో కుండపోత
- గంటలో ఏకంగా 12.7 సెంటీ మీటర్ల వర్షపాతం
- అర్ధరాత్రి దాటిన తర్వాత వర్ష బీభత్సం మునిగిన కాలనీలు, రోడ్లన్నీ జలమయం
- నిద్రలేచే సరికి సెల్లార్లు మునక.. కార్లు, బైక్లు డ్యామేజ్
- మరో రెండ్రోజులదాకా తెలంగాణలో కుండపోతే

02

ఇక తెలంగాణ వ్యాప్తంగా వారం రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని, టెంపరేచర్లు 2 డిగ్రీల నుంచి 5 డిగ్రీల వరకు తగ్గుతాయని వాతావరణ శాఖ తెలిపింది. రుతుపవనాలు స్తంభించిపోయినా.. రాయలసీమ పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం. ఛత్తీస్ గఢ్ మీదుగా తెలంగాణ వరకు కొనసాగుతున్న ద్రోణి ప్రభావాలతో వర్షాలు పడుతాయని వెల్లడిం చింది. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఎల్లో అలర్ట్ను జారీ చేసింది. ఈదు రుగాలుల తీవ్రత కూడా ఉంటుందని, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొంది.



# సామాన్యుల జేబుకు చిల్లు

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణలో కూరగాయల ధరలు భగభగ మండిపోతున్నాయి. నిన్నా మొన్నటి వరకు ఎండలు, తాజాగా వర్షాభావ పరిస్థితులు వల్ల కూరగాయల ధరలకు రెక్కలు వచ్చాయి. జూన్ నెలాఖరు వచ్చినా ఈసారి వానల జాడ లేకపోవడంతో కూరగాయల సాగు భారీగా తగ్గిపోయింది. దీనికి తోడు ఎండలు, పెరిగిన ఇంధన ధరలు, ఎల్‌నినో ప్రభావం వెరిసి కూరగాయల రేట్లు పట్టపగలే సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. బీన్స్, చిక్కుడు, బీరగాయ, పచ్చి మిర్చి, దొండకాయ, వంకాయ ఇలా అన్ని కూరగాయల రేట్లు రెట్టింపు కాగా పాలకూర, తోటకూర, కొత్తిమీర, మెంతి కూర తదితర ఆకుకూరలు బోరు మోటార్ల నుంచి నీరు అందక ఎండిపోతున్నాయని అంటున్నారు. దీంతో ఆకు కూరలు మార్కెట్ రాక ధరలు పెరిగాయని విక్రయదారులు చెబుతున్నారు.

**భారీగా తగ్గిన ఉత్పత్తి:**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భూగర్భ జలాలు తగ్గిపోవడం, సాగు నీటి వసతి, ఇతర కారణాల వల్ల కూరగాయలను పండించేందుకు రైతులు ఆసక్తి చూపడం లేదు. దీంతో కూరగాయల సాగుభారీగా పడిపోయింది. రైతు బజార్లలో సరుకు లేకపోవడంతో విక్రయదారులు సైతం మహారాష్ట్ర, తమిళనాడు, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాల నుంచి కూరగాయలు దిగుమతి చేసుకుంటున్నారు. జిల్లాల్లోని వ్యాపారులు హైదరాబాద్,కర్నూల్ వంటి ప్రాంతాల నుంచి సరుకు తెప్పించుకుని విక్రయిస్తున్నారు. పెద్ద ఎత్తున ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తుండటంతో దళారులు ధరలు పెంచే శారు. వారి నుంచి కొనుగోలు చేసే చిన్న వ్యాపారులు సైతం ధరలను మరింత పెంచడంతో వినియోగదారులకు పెను భారం పడుతోంది. దీంతో బీన్స్ రైతు బజార్‌లో కేజీ రూ. 100 ఉండగా, రిటైల్ మార్కెట్‌లో రూ.150 నుంచి రూ.180 వరకు పలుకుతుండగా చిక్కుడుకాయ కూడా రైతు బజార్‌లో రూ.70 నుంచి రూ.80 ఉండగా, బయట మార్కెట్‌లో రూ.150 వరకూ అమ్ముడవుతోంది. మిర్చి కిలో రూ.80కి చేరింది. దీంతో కూరగాయల భోజనం చేయాలంటే సామాన్యుల బడ్జెట్‌కు చిల్లు పడుతోంది.

# రేవంత్ అడిగారు.. నేను ఏర్పాటు చేశా

**న్యూ ఢిల్లీ :** ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమ-య్యారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి నిన్న(సోమవారం) కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో, ఈరోజు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కట్టర్‌తో రేవంత్ సమావేశమయ్యారు. ప్రధానంగా హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 విస్తరణపైనే చర్చ జరిగింది. రేవంత్‌తో కలిసి కేంద్ర మంత్రులను కలవడంపై కిషన్ రెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు.

**కిషన్ రెడ్డి పోస్ట్...**

'కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండుసార్లు నాకు లేఖ రాశారు. 22వ తేదీన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో, 23వ తేదీన కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కట్టర్‌తో సమావేశం ఏర్పాటు చేయించాను. మెట్రో రైల్ విస్తరణపై సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయి. తెలంగాణ నుంచి కేంద్ర కేబినెట్ మంత్రిగా ఉన్న నేను రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ఎల్లవేళలా పనిచేస్తా' అని ఎక్స్‌లో కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# అమెరికా పౌరసత్వం.. మరింత ప్రియం

**న్యూ ఢిల్లీ :** అమెరికాలో స్థిరపడి, ఆ దేశ పౌరసత్వం పొందాలని ఆశిస్తున్న వారికి ఇది కొంత నిరాశ కలిగించే వార్త. పౌరసత్వ దరఖాస్తు ఫీజులను భారీగా పెంచేందుకు అక్కడి ప్రభుత్వం ఒక కొత్త ప్రతి పాదనను సిద్ధం చేసింది. ఈ ప్రతిపాదన అమలైతే, యూఎస్ సిటిజన్ షిప్ కోసం దరఖాస్తు చేసుకునే ప్రక్రియ ఎంతో ఖరీదైనదిగా మారనుంది. ఈ కొత్త నిబంధనను సోమవారం ఫెడరల్ రిజిస్టర్లో ప్రజాభి ప్రాయ సేకరణ కోసం విడుదల చేశారు. మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) ఈ కొత్త ముసాయిదా నిబంధనను రూపొందించింది. దీని ప్రకారం పౌర-సత్వ దరఖాస్తుల ప్రాసెసింగ్కు అయ్యే పూర్తి ఖర్చులను రాబట్టుకోవ డమే లక్ష్యంగా ఫీజులను పెంచుతున్నట్లు పేర్కొంది. ఇటీవల ప్రవేశపెట్టిన కఠినమైన స్క్రీనింగ్, భద్రతా తనిఖీలకు అయ్యే అదనపు వ్యయాన్ని కూడా ఈ ఫీజుల ద్వారా భర్తీ చేయాలని భావిస్తోంది.

**ఎంత పెరగనుంది?**

ప్రస్తుతం పేపర్ ఫైలింగ్ ద్వారా పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవడానికి 760 డాలర్లు (సుమారు రూ. 71,940) ఫీజుగా ఉంది. తాజా ప్రతిపాదన ప్రకారం దీనిని 1,330 డాలర్లకు (సుమారు రూ. 1,25,895) పెంచనున్నారు. అంటే.. ఫీజులో ఏకంగా 570 డాలర్ల పెరుగుదల, అంటే సుమారు 75 శాతం భారం పడనుంది. ఇదే కాకుండా దరఖాస్తు తిరస్కరణకు గురైతే అప్పీల్ బోర్డు ముందు పునఃపరిశీలన కోసం వేసే అభ్యర్థన ఫీజును కూడా 830 డాలర్ల (సుమారు రూ. 78,566) నుంచి 1,475 డాలర్ల (సుమారు రూ. 1,39,620)కు పెంచనున్నారు. ఇది దాదాపు 77.7 శాతం పెరుగుదల.విమర్శకుల ఆందోళన డిపార్ట్ ఈ ఫీజుల పెంపును డీహెచ్ఎస్ సమర్థించు కుంటోంది. న్యూస్వీక్ కథనం ప్రకారం, ప్రస్తుత ఫీజులు దరఖాస్తుల ప్రాసెసింగ్కు అవుతున్న వాస్తవ ఖర్చులను భరించలేకపోతున్నాయని ఓ డీహెచ్ఎస్ అధికారి తెలిపారు. ఒక వలసదారునికి లభించే అత్యంత ముఖ్యమైన ప్రయోజనం పౌరసత్వమేనని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, ఈ ప్రతిపాదనపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చట్టబద్ధంగా నివసిస్తున్న లక్షలాది మంది శాశ్వత నివాసితులపై ఈ నిర్ణయం ప్రభావం చూపుతుందని నిపుణులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా తక్కువ ఆదాయం ఉన్న వారికి పౌరసత్వం అందని ద్రాక్షగా మారుతుందని హెచ్చరిస్తున్నారు.

**ప్రజాభిప్రాయ సేకరణ దశలో ప్రతిపాదన**

హోంల్యాండ్ సెక్యూరిటీ మాజీ అధికారి ఆడమ్ క్లెయిన్ న్యూస్ వీక్తోతో మాట్లాడుతూ.. "పౌరసత్వాన్ని ప్రోత్సహించడం అనేది అమెరికా ప్రభుత్వ విధానంగా ఉండేది. ఎందుకంటే పౌరులుగా మారిన వారు ఆర్థికంగా వేగంగా ఎదుగుతారు, పౌర భాగస్వామ్యంలో చురుగ్గా పాల్గొంటారు. ఫీజుల పెంపు ఈ లక్ష్యాలకు గండి కొట్టే ప్రమాదం ఉంది" అని హెచ్చరించారు. ప్రస్తుతం ఈ ప్రతిపాదన ప్రజాభి ప్రాయ సేకరణ దశలో ఉంది. కనీసం 60 రోజుల పాటు ప్రజల నుంచి అభిప్రాయాలు, అభ్యంతరాలు స్వీకరించిన తర్వాతే ప్రభుత్వం తుది నిర్ణయం తీసు కోనుంది.

# మెట్రోపై రేవంత్,కిషన్ డ్రామాలు

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** హైదరాబాద్ మెట్రో రైలు పేరుతో రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నారని, కిషన్ రెడ్డి ఇచ్చినట్టు, రేవంత్ రెడ్డి తీసుకొచ్చినట్లు వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రూ. 30 వేల కోట్ల మెట్రో రైలు ఆస్తులపైన రేవంత్ రెడ్డి కన్ను పడిందని మెట్రోఆస్తులను తన కుటుంబ సభ్యులకు, అన్నదమ్ములకు, అనుచరులకు అప్పజెప్పే భారీ కుట్రకు రేవంత్ రెడ్డి తెరలేపారని అందుకే మెట్రో రైలు ఎల్ అండ్ టి అధికారులను బ్లాక్ మెయిల్ చేసి వారిని రాష్ట్రం నుంచి తన్ని తరిమేశారన్నారని హాట్ కామెంట్స్ చేశారు. ఈ రోజు శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల సమావేశంలో ప్రసంగించిన కేటీఆర్.. రూ.14,000 కోట్ల ఎల్ అండ్ టి అప్పును రాష్ట్ర ప్రజలపై రేవంత్ రెడ్డి రుద్దుతున్నారని, హైదరాబాద్ మెట్రో పట్ల చిత్తశుద్ధి ఉంటే గత ప్రభుత్వం ప్రతిపాదించిన మెట్రో విస్తరణకు బీజేపీ ఎందుకు ఆమోదం తెలుపలేదని ప్రశ్నించారు.

**రాబోయే రోజుల్లో మీరే చూస్తారు?:**

రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి కలిసి ప్రజల దృష్టి ఆకర్షించే విఫల ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎయిర్ పోర్ట్ మెట్రో రద్దు చేసిన రేవంత్ రెడ్డిని, మెట్రో విస్తరణకు అనుమతి ఇవ్వని కిషన్ రెడ్డిని ప్రజలు గుర్తుంచుకుంటారన్నారు. మొదటి దశ మెట్రోను పూర్తి చేసిందే కేటీఆర్ అని మళ్లీ రెండో దశ మెట్రో పట్టాలెక్కాలంటే తిరిగి కేసీఆర్ అధికారంలోకి రావాల్సిందేనన్నారు. రేవంత్ రెడ్డికి తుగ్లక్, హిట్లర్ ఆదర్శం అని రాబోయే రోజుల్లో మెట్రో భూములను రేవంత్ రెడ్డి ఎలా అమ్ముతారు ఎవరు కొంటారో అంతా చూస్తారన్నారు.



# 12 సెంటీమీటర్లు.. జలధార!

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** గ్రేటర్ హైదరాబాద్ శివార్లలోని రామచంద్రపురం, చందానగర్ లో అర్ధరాత్రి దాటిన తర్వాత సంభవించిన క్లౌడ్ బరస్ట్ తో ఈ ప్రాంతాలు వాన నీటిలో చిక్కుకు న్నాయి.. ఎడతెరపి లేకుండా గంటపాటు కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయమ య్యాయి. చాలా ఏరియాల్లో కాలనీలు నీట మునిగాయి. చాలా చోట్ల వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో జనం రాత్రంతా నిద్ర లేకుండా గడిపారు. బీరంగూడలోని నవ్య ప్రైడ్, గురు రాఘవేంద్ర తో సహా 30కి పైగా అపార్ట్మెంట్ లలో సెల్లార్ లోకి వర్షపు నీరు చేరింది. సెల్లార్ పూర్తిగా నీటితో నిండిపోవడంతో కార్లు, బైక్ లు నీటమునిగాయి. లిఫ్ట్ కూడా వర్షపు నీటితో నిండిపోవడంతో అపార్ట్మెంట్ వాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అర్ధరాత్రి, అంతా నిద్రపోయే సమయంలో ఎడతెరపి లేకుండా వర్షం కురవడంతో సెల్లార్ వర్షపు నీటితో నిండిపోయింది. ఉదయం లేచేసరికి సెల్లార్ మొత్తం నీటితో నిండిపోయిందని అంటున్నారు అపార్ట్మెంట్ వాసులు. సెల్లార్ లో నీటిని మోటార్ సాయంతో బయటికి తోడు తున్నారు. కార్లు పూర్తిగా నీటిలో మునిగిపోవడంతో జేసీబీ సాయంతో బయటికి తీసి రిపేర్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి శేరిలింగంపల్లి, తార నగర్ లో ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు చేరడంతో జనం తీవ్ర ఇబ్బందికి గురయ్యారు. ఇక చందాన గర్లో అత్యధికంగా 12.7 సెంటీమీటర్లు, రామచంద్రపురంలో 12.7 సెంటీమీటర్ల భారీ వర్షపాతం నమోదైంది. అలాగే లింగంపల్లిలో 12 సెంటీమీటర్లు, శివరాంపల్లిలో 10.1 సెంటీ మీటర్లు, గచ్చిబౌలిలో 10 సెంటీమీటర్ల వర్షం పడింది. పటాన్ చెరులో 7.6 సెంటీమీటర్లు, రాజేంద్రనగర్లో 6.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

**హైదరాబాద్ లోనూ..**

భాగ్యనగరంలో వరుణుడు ప్రతాపం చూపించాడు. అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు నగరంలో కుండపోత వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కారణంగా నగరంలోని ప్రధాన రహదా రులు చెరువులను తలపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమ యమయ్యాయి. అకస్మాత్తుగా కురిసిన ఈ భారీ వర్షం వల్ల అర్ధరాత్రి వేళ నగరవాసులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరం లోని ఐటీ కారిడార్తో పాటు పాతబస్తీ పరిసర ప్రాంతాల్లో వాన బీభత్సం సృష్టించింది. మాదాపూర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, మణికొండ, ఫిల్మ్ నగర్, జూబ్లీహిల్స్, పాతబస్తీ, చార్మినార్, యాకత్పురా, బహదూర్ పురా, బీహెచ్ ఈఎల్, పటాన్‌చెరు,మియాపూర్ వంటి ప్రాంతాల్లో గంటకు పైగా ఏకధాటిగా వర్షం కురిసింది. షేక్ పేట్ ప్రధాన రహదారులపై భారీగా వర్షపు నీరు చేరి వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఫిలింనగర్ రోడ్డుపై ఎగువ ప్రాంతాల నుంచి ఇసుక, రాళ్లు కొట్టుకురావడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నగరంలోని పలు ప్రాంతాల్లో నమోదైన వర్షపాతం వివరాలు చూస్తే.. ఉదయం కూడా రోడ్లపై నీరు నిలిచి ఉండటంతో ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, వాహనదారులు ట్రాఫిక్ పద్మ వ్యూహంలో చిక్కుకుని ఇబ్బంది పడుతున్నారు.

**మరో వారం రోజులు కుండపోతే..**

ఇక తెలంగాణ వ్యాప్తంగా వారం రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని, టెంపరేచర్లు 2 డిగ్రీల నుంచి 5 డిగ్రీల వరకు తగ్గుతాయని వాతావరణ శాఖ తెలిపింది. రుతుపవనాలు స్తంభించిపోయినా.. రాయలసీమ పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం. ఛత్తీస్ గఢ్ మీదుగా తెలంగాణ వరకు కొనసాగుతున్న ద్రోణి ప్రభావాలతో వర్షాలు పడుతాయని వెల్లడిం చింది. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఎల్లో అలర్ట్ను జారీ చేసింది. ఈదురుగాలుల తీవ్రత కూడా ఉంటుందని, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొంది. హైదరాబాద్ సిటీ పరిధిలోనూ భారీ వర్షాలు పడతాయని హెచ్చరించింది.

# రైతులకు సకాలంలో ఎరువుల పంపిణీకి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**తాడ్వాయి,ఫ్లాష్ ఇండియా :** ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎక్కడా యూరియా కొరత లేదని,రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలో అందించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ స్పష్టం చేశారు.నియోజకవర్గంలో యూరియా పంపిణీకి సంబంధించి ఎదురవుతున్న కొన్ని తాత్కాలిక ఇబ్బందులపై ఆయన తక్షణమే స్పందించారు.వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించి,క్షేత్రస్థాయిలో పరిస్థితిని చక్కదిద్దారు. తాడ్వాయి మండలంలోని ఒక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా యూరియా కొనుగోలు ప్రక్రియలో జరిగిన ఆలస్యం వల్ల పంపిణీలో స్వల్ప అంతరాయం కలిగిందని ఎమ్మెల్యే తెలిపారు.విషయం తెలిసిన వెంటనే మండల,జిల్లా వ్యవసాయ అధికారులు, తన కార్యాలయ సిబ్బంది అప్రమత్తమై ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా యూరియా లోడ్లను అందుబాటులోకి తెచ్చారని పేర్కొన్నారు. ప్రైవేట్ ఎరువుల దుకాణాల ద్వారా పంపిణీ చేస్తే రవాణా,లేబర్ ఖర్చులు రైతులపై భారంగా మారుతాయనే ఉద్దేశంతో... రైతులకు ఒక్క రూపాయి కూడా అదనపు వ్యయం లేకుండా పిఏసిఎస్ పరిధిలోనే సమస్యను పరిష్కరించినట్లు ఆయన వివరించారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా గోదాముల ద్వారా సరఫరాను మరింత సులభతరం చేస్తామన్నారు. దేశవ్యాప్తంగా యూరియా సరఫరాపై ఒత్తిడి ఉన్నప్పటికీ,ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే మదన్మోహన్ చెప్పారు.అధికారిక గణాంకాల ప్రకారం.. కామారెడ్డి జిల్లాలోనే రైతులకు యూరియా సరఫరా చేయడంలో నియోజకవర్గ పరిధిలోని గాంధారి మండలం మొదటి స్థానంలో, సదాశివనగర్ మండలం నాల్గో స్థానంలో నిలవడం తమ నిబద్ధతకు నిదర్శనమని ఆయన గర్వంగా ప్రకటించారు. యూరియా పంపిణీ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త యాప్‌పై కొందరు కావాలనే అపోహలు సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఈ యాప్ ముఖ్య ఉద్దేశ్యం రైతులకు నేరుగా, పారదర్శకంగా ఎరువులు అందించడమే.


రైతు పేరుతో బుకింగ్ అయితే ఆ రైతుకే యూరియా అందుతుంది.దీనివల్ల మధ్యవర్తుల జోక్యం, బ్లాక్ మార్కెటింగ్, అక్రమ మళ్లింపులకు పూర్తిగా అడ్డుకట్ట పడుతుంది,అని ఆయన స్పష్టం చేశారు. గతంలో ఫోన్ ఫే, గూగుల్ పే వంటి డిజిటల్ సేవలు ప్రారంభంలో కొత్తగా అనిపించినా,ఇప్పుడు ప్రతి ఒక్కరూ వాడుతున్నట్లే.. ఈ యాప్ విధానానికి కూడా రైతులు త్వరలోనే అలవాటు పడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. యాప్‌లో వచ్చే సాంకేతిక సమస్యలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిష్కరిస్తోందని తెలిపారు.

# రైతు వేదికల్లో విత్తన మేళాలు

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుత ఎల్నినో (వర్షాభావ) పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా వినూత్న చర్యలు చేపట్టింది. అందులో భాగంగా నేటి నుంచి జూన్ 30 వరకు రాష్ట్రంలోని మొత్తం 2,601 రైతు వేదికల్లో ప్రత్యేక విత్తన మేళాలను నిర్వహించనుంది. "నాణ్యమైన విత్తనం అధిక దిగు బడికి పునాది" అనే లక్ష్యంతో, రైతులకు కావాల్సిన అన్ని రకాల ధ్రువీకరించిన నాణ్యమైన విత్తనాలను ఒకే వేదికపై సరసమైన ధరలకే అందించడానికి వ్యవసాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఈ మేళాల్లో పెసర, మినుము, కంది వంటి పప్పుధా న్యాలు, నువ్వులు, వేరుశెనగ వంటి నూనెగింజలు, వివిధ రకాల చిరుధాన్యాలు, కూర గాయల విత్తనాలతో పాటు రైత్తుల అభిరుచికి తగ్గట్టుగా బీపీటీ 5204, తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్15048), జైశ్రీరామ్ వంటి ఏడు రకాల ప్రముఖ వరి సన్న రకాల విత్తనాలను కూడా అందుబాటులో ఉంచారు.ఈ విత్తనాలతో పాటు సమగ్ర పోషక యాజమాన్యానికి ఉపయోగపడే నానో యూరియా, నానో డీఏపీ వంటి ఆధునిక ఎరువులను కూడా రైతులు ఇక్కడ కొనుగోలు చేయవచ్చు.

మేళాల నిర్వహణ సమయంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికా రులు, శాస్త్రవేత్తలు రైతులకు అందుబాటులో ఉండి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక, విత్తన శుద్ధి, ఎరువుల వినియోగం, చీడపీడల నివారణ వంటి కీలక అంశాలపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించనున్నారు. ప్రస్తుత వాతావరణ సవాళ్లను ఎదుర్కొంటూ శాస్త్రీయ సాగు పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు సాధిం చేందుకు, రాష్ట్రంలోని రైతు లోకమంతా ఈ విత్తన మేళాలను పెద్దఎత్తున సద్విని యోగం చేసుకోవాలని వ్యవసాయ సంచాలకులు డాక్టర్ బి. గోపి కోరారు.

# అట్టహాసంగా పద్మ పురస్కారాల ప్రదానోత్సవం..





**న్యూ ఢిల్లీ :** రాజధాని ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ వేదికగా పద్మ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతోంది. వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన ప్రముఖులకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ అత్యున్నత పౌర పురస్కారాలను అందజేస్తున్నారు. పద్మ అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా మంగళవారం జరిగిన రెండో విడత కార్యక్రమంలో మొత్తం 47 మందికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పద్మశ్రీ పురస్కారాలను ప్రదానం చేశారు. కాగా, అంతకుముందు మే 25న నిర్వహించిన మొదటి విడత కార్యక్రమంలో 66 మందికి పద్మ అవార్డులను అందజేసిన సంగతి తెలిసిందే.

**టాలీవుడ్ ప్రముఖులకు 'పద్మశ్రీ'..**

ఇవాళ రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారాలు అందుకున్న వారిలో తెలుగు సినీ రంగానికి చెందిన ప్రముఖ నటులు, నిర్మాతలు అయిన రాజేంద్రప్రసాద్, మురళీమోహన్ ఉన్నారు. కళారంగానికి వారు చేసిన అసమాన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఈ పురస్కారాలను ప్రకటించింది. రాష్ట్రపతి చేతుల మీదుగా వారు ఇరువురు అవార్డును తీసుకుంటున్న సమయంలో హాల్ అంతా చప్పట్లతో మారుమోగింది. అదేవిధంగా మళయాళం ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి సూపర్ స్టార్ మమ్ముట్టి పద్మశ్రీ పురస్కారాన్ని స్వీకరించారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఫ్లాష్ ఇండియా దినపత్రిక బుక్ చేసుకోవాలి అనుకుంటున్నారా లేదా మీ వ్యాపార ప్రకటనల కోసం మమ్మల్ని సంప్రదించండి
7730032999
flashindiadaily@gmail.com

# రెండో మెట్రోకు.. గ్రీన్ సిగ్నల్!

**న్యూ ఢిల్లీ:** హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు భవిష్యత్తుకు సంబంధించి అత్యంత కీలకమైన అడుగు పడింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి .. కేంద్రమంత్రులతో జరిపిన వరుస సమావేశాలు విజయవంతమయ్యాయి. మెట్రో ఫేజ్-1ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, అలాగే ఫేజ్-2 విస్తరణ పనుల్లో ఉన్న అన్ని ప్రధాన ఆటంకాలు ఈ చర్చలతో తొలగిపోయాయి.

**40 నిమిషాల పాటు సంయుక్త సమావేశం..**

ఈరోజు (మంగళవారం) ఉదయం కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నివాసంలో దాదాపు 40 నిమిషాల పాటు ఉన్నతస్థాయి సంయుక్త సమావేశం జరిగింది. ఈ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, అశ్విని వైష్ణవ్ (రైల్వే శాఖ), జి. కిషన్‌రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సీనియర్ అధికారులు పాల్గొన్నారు. మెట్రో విస్తరణ, నిధుల సమీకరణ, కేంద్ర-రాష్ట్ర ఉమ్మడి భాగస్వామ్యంపై ఈ సమావేశంలో అందరూ ఒక ఏకాభిప్రాయానికి వచ్చారు.

**కన్సల్టెంట్‌గా 'SBICAPS' ఎంపిక..**

**విధివిధానాలు ఇవే..**

మెట్రో ప్రాజెక్టును ఆర్థికంగా, సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతిష్ఠాత్మక ఆర్థిక సలహా సంస్థను 'SBI-CAPS' (SBI Capital Markets) కన్సల్టెంట్‌గా ఎంపిక చేశారు. ఈ సంస్థ ప్రధాన అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇవ్వనుంది.

**ఫేజ్-1 వాల్యుయేషన్:** ఎల్ అండ్ టీ సంస్థ నుంచి మెట్రో ఫేజ్-1ను ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకుంటున్న నేపథ్యంలో.. దానికి సంబంధించిన అప్పులు, ఈక్విటీ విలువ (వాల్యుయేషన్) రుణ సేకరణపై SBICAPS రోడ్ మ్యాప్ తయారు చేస్తుంది.

**ఫేజ్-2 నివేదిక:** ఫేజ్-2 కింద ప్రతిపాదించిన కారిడార్ల నిర్మాణ వ్యయం ఎంత అవుతుంది? నిధుల కోసం ఏయే అంతర్జాతీయ రుణ సంస్థలను ఎంచుకోవాలి? అనే అంశాలపై నివేదిక అందిస్తుంది.

**ప్రభుత్వాల నిర్ణయం:** ఈ కన్సల్టెంట్ సంస్థ ఇచ్చే నివేదిక ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా తదుపరి అడుగులు వేస్తాయి.

**ప్రక్రియను వేగవంతం చేసేందుకు 'సమన్వయ కమిటీ'**

కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో ఒక ప్రత్యేక సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో కేంద్రప్రభుత్వ ప్రతినిధితో పాటు తెలంగాణ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి సమన్వయ సభ్యులుగా వ్యవహరిస్తారు. కేంద్ర నిబంధనల ప్రకారం డీపీఆర్ లలో మార్పులు చేస్తూ, పనుల అనుమతుల ప్రక్రియను ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. ఈ పరిణామంతో హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణకు కేంద్ర ఆమోదం లభించడం సులభతరం కానుంది. ఇది హైదరాబాద్ నగర ట్రాఫిక్ కష్టాలను తీర్చడమే కాక, భవిష్యత్తు ప్రజా రవాణా వ్యవస్థలో ఒక మైలురాయిగా నిలవనుంది.



## కేంద్ర మంత్రి పదవికి కురియన్ రాజీనామా

**న్యూ ఢిల్లీ :** బీజేపీ సీనియర్ నేత జార్జ్ కురియన్ తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించి నట్లు రాష్ట్రపతి భవన్ మంగళవారం ప్రకటించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సలహా మేరకు కురియన్ రాజీనామాను ఆమోదించి నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ రాజీనా మా వెంటనే అమల్లోకి వచ్చినట్లు పేర్కొంది. కేంద్ర మైనారిటీ వ్యవహారాలు, మత్స్య, పశుసం వర్ధక, పాడి పరిశ్రమల శాఖల్లో సహాయ మంత్రిగా సేవలందించిన కురియన్.. రాజ్యసభ పదవీకాలం ముగియడంతో పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో ఆయనకు బీజేపీ తరఫున అవకాశం దక్కని సంగతి తెలిసిందే. 1980లో బీజేపీ ఆవిర్భావం నుంచే పార్టీతో అనుబంధం కొనసాగించిన ఆయన.. సుమారు 46ఏళ్లకు పైగా పార్టీలో ఉన్నారు. కురియన్ తన రాజకీయ జీవితంలో జాతీయ మైనారిటీల కమిషన్ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. అలాగే కేంద్ర మాజీ మంత్రి ఓ. రాజగోపాల్కు ప్రత్యేక విధుల అధికారి(ఓఎస్‌ఓ)గానూ సేవలందించారు. 2024 జూన్ 9న కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి జూన్ 11న బాధ్యతలు చేపట్టారు. బీజేపీలో సుదీర్ఘ అనుభవం కలిగిన నేతగా గుర్తింపు పొందిన కురియన్.. కేరళలో కమలం పార్టీ విస్తరణకు విశేష కృషి చేశారు.

# కోటి మంది మహిళలను కోటేశ్వరులు చేస్తాం

## మల్కాజిగిరి కార్పోరేషన్ లో చీరల పంపిణీ




- కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతాం
- మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం
- ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ ప్రారంభం
- మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఐదు లక్షల మందికిపైగా మహిళలకు చీరల పంపిణీ
- స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రత్యేక ప్రోత్సాహం
- ఆరు గ్యారెంటీల్లో మహిళలకు పెద్దపీట

**మేడ్చల్,ఫ్లాష్ఇండియా ప్రతినిధి :** జూన్ 23, రాష్ట్రంలో ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి కృషి చేస్తుందని, ఇందులో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్యటించి కాప్రా సర్కిల్ కుషాయిగూడ లోని లక్ష్మీ గార్డెన్ లో ఎంఎల్ సీ దయానంద్, కమీషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, జోనల్ కమీషనర్ రాధికాగుప్త (ఐఏఎస్)లతో కలిసి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిథి పాల్గొని మహిళలకు చీరలు అందజేశారు. ఈ మేరకు మహిళా సంఘాల టీ స్టాల్స్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, ఎల్బీనగర్, సరూర్ నగర్ ప్రాంతాలకు చెందిన 5,62,421 మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న ఆరు గ్యారెంటీలలో మహిళ సాధికారిత కోసం ప్రాధాన్యతనిస్తుంది తెలిపారు రేషన్ కార్డులు పంపిణీ, 200 యూనిట్ల విద్యుత్ ఉచిత సరఫరాలో మహిళలకే ప్రాధాన్యత ఇస్తున్నం అన్నారు. వీరిలో 2,53,056 మంది ఎస్ హెచ్ జీ గ్రూపుల మహిళలు, అలాగే గ్రూపులలో లేని 3 లక్షల 13 వేల 539 మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నాం అని వివరించారు. కార్పొరేషన్ పరిధిలో 26,601 ఎస్ హెచ్ జీ గ్రూపుల కు చెందిన 2,66,010 మహిళలకు గత ఏడాది రూ. 576 బ్యాంకు లింకేజ్ రుణాలు మంజూరు చేయగా, ప్రస్తుత 2026-27 లో 31.53 కోట్ల బ్యాంకు రుణాలు అందిస్తున్నామని తెలిపారు. అలాగే మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7 ఆర్టిసి డిపోలలో గత మూడేళ్ల కాలంలో 4 కోట్ల 15 లక్షల మంది మహిళలకు ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణాలకు అవకాశాలు కల్పించగా ఇందుకు సంబంధించి 10 15 కోట్లను ప్రభుత్వం భరించిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, మందుముల పరమేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ విజేందర్ రెడ్డి,అడీషనల్ కమీషనర్ రఘు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫారం తప్పకుండా నింపాల్సిందే..



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** సర్-2026 (ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)జాబితాలో మీ పేరు ఉండాలంటే ఎన్యుమరేషన్ ఫారం తప్పకుండా నింపాల్సిందేనని అధికారులు చెబుతున్నారు. ఏళ్లుగా ఓటేస్తున్నామంటే అలా కుదరదని స్పష్టం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా చేపట్టే ప్రత్యేక సమగ్ర సవ-రణ(సర్) కార్యక్రమంలో భాగంగా ఇలా చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి(డీఈవో), జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ స్పష్టం చేశారు. ఈ నెల 25 నుంచి హైదరబాద్ మహానగరంలో ఓటరు పత్రాల పంపిణీ మొదలవుతుందని, జులై 24న ముగుస్తుందని తెలిపారు. నెలరోజులపాటు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఎన్యుమరేషన్ పత్రాలు నింపినవారి వివరాలతో మాత్రమే ముసాయిదా ఓటరు జాబితా తయారవుతుంది. ముసాయిదాలోని ఓట్లపై నెల రోజుల పాటు ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరిస్తామన్న ఆయన ఆయా ఓటర్లకు నోటీసులు ఇస్తామని చెపా-ఏరు. ఓటరు తగు పత్రాలను అందజేస్తే పరిశీలించి నిర్ణయం తీసుకుంటారు.

**గుర్తింపు కార్డుల అవసరం లేదు**

అక్టోబరు 1, 2026న తుది ఓటరుజాబితా ముద్రిస్తామని, ముసాయిదా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను కూడా ప్రకటిస్తామన్నారు. బూత్ లెవల్ ఆఫీసర్ ఇంటికి వచ్చిన సమయానికి తాళం వేసి ఉంటే తలుపు, కిటికీల నుంచి పత్రాలను లోపలికి వేస్తారని పేర్కొన్నారు. వాటిలో వివరాలు నింపి సిద్ధంగా ఉంచుకోవాలన్న ఆయన మరో రోజు బీఎల్వో వచ్చి పత్రాలను తీసుకుంటారని పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ పత్రాలతో ఎలాంటి గుర్తింపు కార్డులను ఇవ్వాల్సిన అవసరం లేదు.

**జాబితాలో పేరు లేకుంటే?**

ఎన్యుమరేషన్ పత్రాన్ని అధికారులు ఇవ్వరు. వారు ఓటరుగా నమోదయ్యేందుకు ఎప్పటిలాగే ఫారం-6 నింపాల్సి ఉంటుంది. వారికి సర్-2026 సర్వేతో ఎటువంటి సంబంధం ఉండదు. ఇటీవల ఎన్నికల్లో ఓటు వేసిన నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి ఇల్లు మారిన ఓటర్లకు కూడా ఎన్యుమరేషన్ పత్రం ఇచ్చేది ఉండదు. ప్రస్తుత ఓటరు గుర్తింపు కార్డులోని అడ్రస్‌లోనే సదరు వ్యక్తులు ఎన్యుమరేషన్ ఫారం అందుకోవాలి. ఆ చిరునామాతోనే వివరాలను నింపి ఇవ్వాలి. హైదరాబాద్ నగరంలో వివిధ రాష్ట్రాల ఓటర్లను దృష్టిలో ఉంచుకుని రాజకీయ పార్టీల అభ్యర్థన మే-రకు ఇంగ్లీష్‌లో ముద్రించిన ఎన్యుమరేషన్ పత్రాన్ని పంపిణీ చేస్తున్నారు.

**ఓటరు సంతకం చేయాలి**

ఎన్యుమరేషన్ పత్రంలో నింపిన వివరాలు సరైనవని తెలుపుతూ ఓటరు లేదా ఓటరు కుటుంబ సభ్యులు సంతకం చేయాల్సి ఉంటుంది. జూనియర్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఇతర సిబ్బందిని బీఎల్వోలుగా నియమించారు. వారు ప్రతి పత్రాన్ని పరిశీలించి అందులోని వివరాలను బీఎల్వో యాప్‌లో నమోదు చేస్తారన్న ఆయన బీఎల్వో అప్‌లోడ్ చేసే వివరాలను సహాయ ఈఆర్వో, ఈఆర్వోలు ఆమోదిస్తారు. వారికి ఏ మాత్రం అనుమానం వచ్చినా సదరు ఓటరుకు నోటీసు వెళ్తుందని. అనుమానాన్ని నివృత్తి చేసుకునేందుకు అవసరమైన పత్రాన్ని ఇవ్వాల్సి ఉంటుంది.



# రైతు వేదికల్లో విత్తన మేళా

**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :**

రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడం, వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం రైతు వేదికలలో నిర్వహిస్తున్న విత్తన మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించే విత్తన మేళాలో రైతులకు అవసరమైన వరి, పప్పుధాన్యాలు, సోయాబీన్, కూరగాయల విత్తనాలతో పాటు నానో యూరియా, నానో డీఏపీ తదితర వ్యవసాయ ఉత్పత్తులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ధృవీకరించబడిన నాణ్యమైన విత్తనాల వినియోగం ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ క్రమంలో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మిర్యాలగూడ క్లస్టర్ పరిధిలోని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పంటలకు అవ-సరమైన విత్తనాలను కొనుగోలు చేసుకోవాలని సూచించారు. అలాగే వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ ఆధునిక సాగు పద్ధతులను అవలంబించాలని రైతులకు సూచించారు. విత్తన మేళా విజయవంతానికి వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

రైతుల ఆదాయ వృద్ధి, వ్యవసాయ రంగ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, అసిస్టెంట్ డైరెక్టర్ జగదీశ్వర్ రెడ్డి, ఏవో రుశేంద్రమని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పార్టీ మండల నాయకులు గుండు నరేందర్ గౌడ్, గళం వెంకన్న, దేశీడి శేఖర్ రెడ్డి ,స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## క్రమశిక్షణ కలిగిన క్రీడాకారులే విజయం సాధిస్తారు

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** మిలిటరీ సైనికులకు ఉన్నంత క్రమశిక్షణ క్రీడాకారులకు ఖచ్చితంగా ఉండాలని క్రమశిక్షణ కలిగిన క్రీడాకారులే అంతిమంగా విజయం సాధిస్తారని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలోనిర్వహించిన ఒలంపిక్ డే రన్ 2026 లో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారు పాల్గొన్నారు. నగరంలోని ఎల్ బీ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, సాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాలచారి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరిలో ఒలంపిక్ స్ఫూర్తిని నింపేలా ప్రపంచవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఒలంపిక్ డే రన్ అనేది కేవలం క్రీడల పట్ల ఆసక్తిని పెంచడమే కాకుండా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇది దోహదపడుతుందని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి కోశాధికారి సతీష్ గౌడ్, ప్రవీణ్ శోభన్ మనోహర్ ప్రతాప్ రెడ్డి స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు అనిత,రవీందర్, శ్రీనివాస్ పి ఆర్ ఓ కాలేరు సురేష్ తదితరులు పాల్గొన్నారు

# మమూళ్లు తీసుకొని పర్మిషన్లు ఇస్తున్నారు



**సంగారెడ్డి,ఫ్లాష్ ఇండియా :** కొంతమంది టౌన్ ప్లానింగ్ సిబ్బంది మామూళ్ల మత్తులో ఇష్టారాజ్యంగా బిల్డింగులు కట్టుకునేందుకు అనుమతులు ఇస్తున్నారంటూ మున్సిపల్ కౌన్సిల్ సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ కూన వనిత సంతోష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలో ప్రధానంగా నెలకొన్న సమస్యలపై వారు చర్చించారు. అయితే హెచ్ఎండిఏ అనుమతులు మేరకే ఇంటి నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా కూడా కొందరు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన సిబ్బంది డబ్బులు తీసుకుంటూ ఇష్టారాజ్యంగా పర్మిషన్లు ఇచ్చి వారికి సహకరిస్తున్నారని కౌన్సిలర్లు శ్రీకాంత్, జలంధర్, నానీలు ఇతర సభ్యులు మండిపడ్డారు. ఇదిలా ఉంటే రాబోయే వర్షాకాలం దృష్ట్యా పట్టణంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ సభ్యులు కోరారు.

**వార్డుకు రూ.8 కోట్లు ఇంకా ఎప్పుడు ఇస్తా-రు..?**

గత మున్సిపల్ ఎన్నికల్లో వార్డుకు రూ. 8 కోట్ల చొప్పున నిధులు ఇస్తామన్న విషయాన్ని ఇటు బీఆర్ఎస్, అటు కాంగ్రెస్ కౌన్సిలర్లు చైర్పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు. ఇచ్చిన హామీ మేరకు వార్డుకి రూ. 8 కోట్ల నిధులను ఇంకా ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ వనిత మాట్లాడుతూ జగ్గారెడ్డి, నిర్మల సహకారంతో ముఖ్యమంత్రి ద్వారా త్వ-రలోనే ఆ నిధులు వచ్చేలా చూస్తామని చెప్పారు.

**రూ.20 లక్షల కేటాయింపు..**

రాబోయే వర్షాకాలాన్ని దృష్టి పెట్టుకుని రోడ్లు బురదమయం కాకుండా అందుకు తగ్గ ఏర్పాట్లు చేసేందుకు రూ. 20 లక్షలు కేటాయించడం జరుగుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ వనిత స్పష్టం చేశారు. ఈ నిధులతో శానిటేషన్, స్ట్రీట్ లైట్ ఇతర పనులను కూడా ఎప్పటికప్పుడు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో పట్టణంలో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ఆమె సభ్యులకు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్స్ సభ్యులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సంపాదకీయం

# రాజకీయ పునరావాస కేంద్రాల కోసమా?



తెలంగాణలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గాల నియామక ప్రక్రియ మరోసారి సహకార రంగం భవిష్యత్తుపై చర్చకు దారితీస్తోంది. రైతులకు సేవలు అందించడానికి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ఏర్పడిన ఈ సంస్థలు ఇప్పుడు రాజకీయ ఆశావహులకు ఆకర్షణీయ వేదికలుగా మారుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఎన్నికల పద్ధతికి బదులుగా నామినేటెడ్ విధానంలో పాలకవర్గాల నియామకం చేపట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తి, సహకార ఉద్యమం లక్ష్యాలపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

**సహకార ఉద్యమం మూల స్ఫూర్తి ఏమిటి?**

సహకార సంఘాల భావన ప్రపంచవ్యాప్తంగా రైతులు, చిన్న వ్యాపారులు, కార్మికులు తమ సామూహిక శక్తితో ఆర్థికంగా బలపడేందుకు ఏర్పడింది. భారతదేశంలో కూడా సహకార వ్యవస్థ వ్యవసాయ రుణాలు, ఎరువుల సరఫరా, విత్తనాల పంపిణీ, ధాన్యం కొనుగోళ్లు, నిల్వ సదుపాయాలు వంటి సేవల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచింది.సహకార సంఘాల ప్రత్యేకత ఏమిటంటే అవి ప్రభుత్వ శాఖలు కావు, ప్రైవేట్ కంపెనీలు కూడా కావు. సభ్యులే యజమానులు, సభ్యులే నిర్ణయాధికారులు. అందుకే సహకార వ్యవస్థలో ఎన్నికలకు అత్యంత ప్రాధాన్యత ఉంది. సభ్యుల ఓట్లతో నాయకత్వం ఎంపిక కావడం సహకార సూత్రాల గుండెకాయ.అలాంటి వ్యవస్థలో ఎన్నికలకు బదులుగా నామినేటెడ్ విధానం ప్రాధాన్యం పొందడం సహజంగానే చర్చనీయాంశమవుతోంది.

**908 సంఘాలు - 11,778 పదవులు**

రాష్ట్రవ్యాప్తంగా 908 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. ప్రతి సంఘానికి ఒక చైర్మన్, 12 మంది సభ్యులతో కూడిన పాలకవర్గాన్ని ప్రభుత్వం నియమించాలనుకుంటోంది. అంటే దాదాపు 11,778 రాజకీయ, సామాజిక పదవులు అందుబాటులోకి వస్తున్నాయి.ఇది కేవలం పరిపాలనా నిర్ణయం మాత్రమే కాదు. గ్రామీణ రాజకీయాల్లో ఇది ఒక పెద్ద శక్తి కేంద్రం. స్థానిక స్థాయిలో ప్రభావం, బ్యాంకింగ్ వ్యవహారాలపై పరోక్ష నియంత్రణ, రైతులతో ప్రత్యక్ష సంబంధం, భవిష్యత్తు రాజకీయ అవకాశాలకు ఇది ఒక మెట్టు.అందుకే ఇప్పుడు ఎమ్మెల్యేల చుట్టూ ఆశావహులు తిరుగుతున్నారు. గతంలో సహకార సంఘాలపై పెద్దగా ఆసక్తి చూపని నాయకులు కూడా సభ్యత్వం కోసం ప్రయత్నించడం, భూములు కొనుగోలు చేయడం, రైతు హోదా పొందేందుకు చర్యలు చేపట్టడం ఈ పదవుల రాజకీయ ప్రాధాన్యతను స్పష్టంగా చూపిస్తోంది.

**ఎన్నికలు ఉన్నప్పుడు ఆసక్తి ఎందుకు లేదు?**

ఈ పరిణామంలో అత్యంత ఆసక్తికరమైన అంశం ఇదే.గతంలో సహకార సంఘాలకు ఎన్నికలు జరిగినప్పుడు పెద్ద ఎత్తున పోటీ కనిపించేది కాదు. ఎందుకంటే ఎన్నికల్లో గెలవాలంటే సభ్యుల మద్దతు అవసరం. గ్రామస్థాయిలో విశ్వాసం సంపాదించాలి. సభ్యులకు సేవలు చేయాలి.కానీ ఇప్పుడు నియామక పద్ధతి రావడంతో ఆశావహుల సంఖ్య ఒక్కసారిగా పెరిగింది. ఇది ఒక కీలక ప్రశ్నను లేవనెత్తుతోంది. ప్రజల మద్దతు కంటే రాజకీయ అనుకూలతే పదవికి ప్రమాణంగా మారుతోందా?సహకార సంస్థలు సభ్యుల ఆధీనంలో ఉండాలా? లేక అధికార పార్టీ నాయకుల సిఫారసుల ఆధీనంలో ఉండాలా? అనే ప్రశ్నకు సమాధానం వెతకాల్సిన అవసరం ఉంది.

**ఎమ్మెల్యేలపై పెరుగుతున్న ఒత్తిడి**

నామినేటెడ్ విధానం మరో సమస్యను కూడా సృష్టిస్తోంది. అభ్యర్థుల ఎంపిక పూర్తిగా రాజకీయ నిర్ణయంగా మారుతోంది.ఎవరు పార్టీ కోసం ఎక్కువ కష్టపడ్డారు? ఎవరు ఎన్నికల్లో ఆర్థికంగా నష్టపోయారు? ఎవరు అధికార పార్టీకి విధేయులు? అనే అంశాలు ఇప్పుడు ప్రధాన ప్రమాణాలుగా మారుతున్నాయి.దీంతో ఎమ్మెల్యేలపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోంది. ఒకరికి అవకాశం ఇస్తే మరొకరు అసంతృప్తి చెందే పరిస్థితి ఏర్పడుతోంది. ఇది స్థానిక స్థాయిలో వర్గ పోరాటాలకు, అంతర్గత అసమ్మతులకు కూడా దారితీయవచ్చు.ప్రజాస్వామ్య ఎన్నికల్లో ఓటర్లు నిర్ణయించే విషయాన్ని ఇప్పుడు రాజకీయ నాయకులు నిర్ణయించాల్సిన పరిస్థితి రావడం వల్ల వివాదాలు తప్పవు.

**రైతులకు లాభమా? రాజకీయ నాయకులకు లాభమా?**

ఈ నియామకాల అనుకూల వాదన కూడా ఉంది.సహకార సంఘాలు రైతులకు అత్యంత కీలక సేవలు అందిస్తున్నాయి. వ్యవసాయ రుణాలు, పంట రుణాలు, బంగారు రుణాలు, పశుపోషణ రుణాలు, యాంత్రీకరణ రుణాలు, ఎరువుల పంపిణీ, ధాన్యం కొనుగోళ్లు వంటి కార్యక్రమాలు వీటి ద్వారా సాగుతున్నాయి.రాష్ట్రంలో యూరియాలో సుమారు 80 శాతం సరఫరా సహకార సంఘాల ద్వారానే జరుగుతోంది. ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ఇవే నిర్వహిస్తున్నాయి.ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన సమయంలో పాలకవర్గాలు లేకపోవడం వల్ల నిర్ణయాలు ఆలస్యం అయ్యే ప్రమాదం ఉంటుంది. అందువల్ల త్వరితగతిన కమిటీలు నియమించడం రైతుల ప్రయోజనాలకు అనుకూలమని ప్రభుత్వం వాదించవచ్చు.ఈ వాదనలో కొంత వాస్తవం ఉంది. పరిపాలనా ఖాళీ ఉండకూడదు. సేవలు నిలిచిపోకూడదు.కానీ అదే సమయంలో ప్రశ్న ఏమిటంటే సేవలు అందించడానికి నామినేటెడ్ విధానమే ఏకైక మార్గమా?

**సభ్యత్వ రాజకీయాలు ప్రారంభమవుతున్నాయా?**

ప్రస్తుతం సహకార సంఘాల్లో సుమారు 35 లక్షల మంది సభ్యులు ఉన్నారు. రాష్ట్రంలో మొత్తం రైతుల సంఖ్య దాదాపు 73 లక్షలు.సభ్యత్వ నమోదుకు మళ్లీ అవకాశం కల్పిస్తే మరో 15 లక్షల మంది చేరవచ్చని అంచనాలు ఉన్నాయి.ఇది ఒకవైపు సహకార ఉద్యమ విస్తరణకు అవకాశమైతే, మరోవైపు రాజకీయ ప్రయోజనాల కోసం సభ్యత్వ నమోదు పోటీకి కూడా దారితీయవచ్చు.సహకార సంఘాల సభ్యత్వం రైతుల ఆర్థిక అవసరాల కోసం పెరగాలా? లేక భవిష్యత్తు పదవుల కోసం పెరగాలా? అనేది కీలకమైన ప్రశ్న.

**ప్రజాస్వామ్య స్ఫూర్తి బలపడాలంటే**

సహకార సంఘాల విజయానికి ముఖ్యమైన అంశం రాజకీయ ప్రభావం కాదు; సభ్యుల భాగస్వామ్యం.ప్రపంచవ్యాప్తంగా విజయవంతమైన సహకార సంస్థలు సభ్యుల ప్రత్యక్ష ఎన్నికలు, పారదర్శక పాలన, ఆర్థిక బాధ్యత, సామాజిక జవాబుదారీతనంతోనే ఎదిగాయి.నామినేటెడ్ విధానం తాత్కాలికంగా పరిపాలనా అవసరాలను తీర్చవచ్చు. కానీ దీర్ఘకాలంలో సభ్యుల హక్కులను, సహకార సూత్రాలను బలహీనపరిచే ప్రమాదం ఉంది.సహకార సంస్థలు రాజకీయ పార్టీల విస్తరణ కేంద్రాలుగా కాకుండా రైతుల ఆర్థిక సాధికారత వేదికలుగా నిలవాలి. ఎన్నికలు సాధ్యమైనంత త్వరగా నిర్వహించి సభ్యులకే నిర్ణయాధికారాన్ని తిరిగి అప్పగించడం ప్రజాస్వామ్యపరంగా సరైన మార్గం.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కేవలం సంస్థలు మాత్రమే కావు; అవి రైతు ఆత్మవిశ్వాసానికి, గ్రామీణ అభివృద్ధికి ఆధారస్తంభాలు. అందువల్ల వాటి పాలనలో పారదర్శకత, ప్రజాస్వామ్యం, సభ్యుల భాగస్వామ్యం అత్యంత కీలకం.నామినేటెడ్ కమిటీలు రైతులకు మెరుగైన సేవలు అందించగలవు. కానీ అవి రాజకీయ పునరావాస వేదికలుగా మారితే సహకార ఉద్యమం అసలు లక్ష్యం దెబ్బతింటుంది. సహకార సంఘాలు అధికార పార్టీకి అనుబంధ సంస్థలుగా కాకుండా రైతుల స్వయం ప్రతిపత్తి సంస్థలుగా నిలవడం తెలంగాణ గ్రామీణ భవిష్యత్తుకు అత్యంత అవసరం. అదే సహకార ఉద్యమానికి నిజమైన గౌరవం.

# దేశం ఎదుగుతోందా?




మీరు ఇచ్చిన రచనలో ప్రధాన వాదన స్పష్టంగా ఉంది: దేశ ఆర్థిక వృద్ధిని మాత్రమే అభివృద్ధిగా చూపడం తప్పు; మానవ శ్రేయస్సు, ఉపాధి, సమాన అవకాశాలు, సామాజిక న్యాయం ఆధారంగానే నిజమైన అభివృద్ధిని కొలవాలి. అయితే అందులో కొన్ని గణాంకాలు, రాజకీయ వ్యాఖ్యానాలు, కారణ-ఫలిత సంబంధాలపై వివాదాస్పద అంశాలు కూడా ఉన్నాయి. అందువల్ల ఒక సంపాదకీయ శైలిలో విశ్లేషణాత్మకంగా, వాదనను మరింత విస్తృతంగా ఇలా రాయవచ్చు.

**దేశం ఎదుగుతోందా? లేక కొందరి సంపద మాత్రమే పెరుగుతోందా?**

భారతదేశం ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా తరచూ ప్రశంసలు అందుకుంటోంది. స్థూల దేశీయోత్పత్తి (GDP) పెరుగుదల, విదేశీ మారక నిల్వలు, స్టాక్ మార్కెట్ల ఉత్సాహం, బిలియనీర్ల సంఖ్య పెరుగుదల వంటి సూచికలను చూపిస్తూ భారతదేశం ఒక ఆర్థిక శక్తిగా ఎదుగుతోందని ప్రభుత్వాలు, కార్పొరేట్ వర్గాలు, అంతర్జాతీయ సంస్థలు చెబుతున్నాయి. అయితే ఒక కీలక ప్రశ్న మాత్రం ఇంకా సమాధానం కోసం ఎదురుచూస్తూనే ఉంది. ఈ అభివృద్ధి భారత ప్రజలందరికీ చేరుతోందా? లేక కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమవుతోందా?ఒక దేశం గొప్పదని చెప్పుకోవడం సులభం. కానీ ఆ గొప్పతనం సాధారణ పౌరుడి జీవితంలో కనిపించాలి. పేదరికం తగ్గినప్పుడు, ఆకలి అంతరించినప్పుడు, యువతకు గౌరవప్రదమైన ఉపాధి లభించినప్పుడు, రైతు అప్పుల బారిన పడకుండా జీవించగలిగినప్పుడు, కార్మికుడు తన శ్రమకు తగిన ప్రతిఫలం పొందినప్పుడు మాత్రమే ఆ గొప్పతనం అర్థవంతవుతుంది. కేవలం ఉన్నత ఆదాయ వర్గాల విజయాలను మొత్తం దేశ విజయాలుగా చిత్రీకరించడం వాస్తవ పరిస్థితిని కప్పిపుచ్చడమే అవుతుంది.

**వృద్ధి ఉన్నా ఉపాధి ఎందుకు లేదు?**

గత మూడు దశాబ్దాలుగా భారతదేశం అధిక వృద్ధిరేటును నమోదు చేసినప్పటికీ, అదే స్థాయిలో ఉపాధి అవకాశాలు పెరగలేదనే విమర్శ బలంగా వినిపిస్తోంది. ఆర్థిక శాస్త్రవేత్తలు దీనిని "Jobless Growth"గా పేర్కొంటున్నారు. సేవారంగం, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, ఫైనాన్స్ రంగాలు వేగంగా పెరిగినా, పెద్ద సంఖ్యలో ఉద్యోగాలను సృష్టించే తయారీ రంగం ఆశించిన స్థాయిలో విస్తరించలేదు.దీని ప్రభావం ముఖ్యంగా యువతపై పడుతోంది. లక్షలాది మంది విద్యార్థులు డిగ్రీలు, ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, సాంకేతిక విద్య పూర్తిచేసిన తర్వాత కూడా సరైన ఉపాధి పొందలేకపోతున్నారు. విదేశాల్లో అవకాశాల కోసం వలస వెళ్లడం అనేక కుటుంబాల్లో సాధారణ పరిణామంగా మారింది. ఒకప్పుడు విదేశాలకు వెళ్లడం ప్రత్యేక అవకాశంగా భావించేవారు; ఇప్పుడు చాలామందికి అది అవసరంగా మారింది.ఇది కేవలం వ్యక్తిగత నిర్ణయం కాదు. దేశీయంగా అవకాశాల కొరత, వేతనాల స్థిరత్వం లేకపోవడం, పరిశోధన మరియు పరిశ్రమల మధ్య బలహీన సంబంధాలు యువతను విదేశాల వైపు నెడుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా భారతీయుల ప్రతిభకు గౌరవం లభించడం గర్వకారణమే అయినప్పటికీ, అదే సమయంలో దేశం తన మానవ వనరులను నిలుపుకోలేకపోవడం ఒక హెచ్చరికగా కూడా చూడాలి.

**మానవ అభివృద్ధి సూచికల్లో వెనుకబాటు**

ఏ దేశ అభివృద్ధినైనా కేవలం GDPతో కొలవలేము. ప్రజల ఆరోగ్యం, విద్య, పోషకాహారం, జీవన ప్రమాణాలు వంటి అంశాలు మరింత ముఖ్యమైనవి. భారతదేశం ఈ రంగాల్లో కొంత పురోగతి సాధించినప్పటికీ ఇంకా అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది.శిశు మరణాలు, పోషకాహార లోపం, బాలల ఎదుగుదలలో ఆటంకాలు, గ్రామీణ ఆరోగ్య సేవల కొరత వంటి సమస్యలు ఇంకా పూర్తిగా పరిష్కారం కాలేదు. ప్రపంచ ఆకలి సూచిక, మానవ అభివృద్ధి సూచిక, లింగ సమానత్వ సూచిక వంటి అంతర్జాతీయ ప్రమాణాల్లో భారత స్థానం తరచుగా చర్చకు వస్తోంది.పోషకాహార లోపం ముఖ్యంగా భవిష్యత్తు తరాలపై దీర్ఘకాలిక ప్రభావం చూపుతుంది. బాల్యంలో సరైన పోషకాహారం అందకపోతే శారీరక, మానసిక వికాసం దెబ్బతింటుంది. ఇది కేవలం ఆరోగ్య సమస్య కాదు; భవిష్యత్తులో ఉత్పాదకత, ఆదాయం, ఆర్థిక అవకాశాలపై కూడా ప్రభావం చూపే అభివృద్ధి సమస్య.

**సంపద సృష్టి పెరిగింది, పంపిణీ సమానమైందా?**

భారతదేశంలో బిలియనీర్ల సంఖ్య పెరగడం ఒక ఆర్థిక చైతన్యానికి సూచిక కావచ్చు. వ్యాపారాలు పెరగడం, పెట్టుబడులు రావడం, పరిశ్రమలు విస్తరించడం దేశాభివృద్ధికి అవసరమే. అయితే ప్రశ్న సంపద సృష్టిపై కాదు; ఆ సంపద పంపిణీపై.ఇటీవలి దశాబ్దాల్లో సంపద, ఆదాయం కొద్దిమంది చేతుల్లో ఎక్కువగా కేంద్రీకృతమవుతున్నాయనే ఆందోళన పెరుగుతోంది. ఒకవైపు అత్యంత ధనికుల ఆస్తులు వేగంగా పెరుగుతుంటే, మరోవైపు పెద్ద సంఖ్యలో ప్రజలు స్థిరమైన ఉపాధి, గృహం, ఆరోగ్యం, విద్య వంటి మౌలిక అవసరాల కోసం పోరాడుతున్నారు.అసమానతలు ఒక స్థాయిని దాటితే అవి కేవలం ఆర్థిక సమస్యగా మిగలవు. అవి సామాజిక అసంతృప్తికి, రాజకీయ అస్థిరతకు, ప్రజాస్వామ్య వ్యవస్థలపై నమ్మకం తగ్గడానికి దారితీస్తాయి. సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమైనప్పుడు విధానాలపై కూడా వారి ప్రభావం పెరిగే ప్రమాదం ఉంటుంది.

**ఉదారవాద ఆర్థిక విధానాల ఫలితాలు: విజయం, వైఫల్యం రెండూ**

1991 తర్వాత భారతదేశం స్వీకరించిన ఉదారవాద ఆర్థిక విధానాలు దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచానికి తెరిచాయి. విదేశీ పెట్టుబడులు పెరిగాయి. సేవారంగం విస్తరించింది. సమాచార సాంకేతిక రంగం ప్రపంచస్థాయి గుర్తింపు పొందింది. కోట్లాది మంది మధ్యతరగతి జీవితంలో మార్పులు వచ్చాయి.అయితే ఈ విజయాలతో పాటు కొన్ని ప్రతికూల ఫలితాలు కూడా బయటపడ్డాయి. ప్రభుత్వ రంగ సంస్థల బలహీనత, తయారీ రంగం విస్తరణలో లోపాలు, వ్యవసాయ సంక్షోభం, అసంఘటిత రంగ కార్మికుల అసురక్షిత పరిస్థితులు, ప్రాంతీయ అసమానతలు వంటి సమస్యలు కొనసాగాయి.అందువల్ల LPG విధానాలను పూర్తిగా విజయవంతమైనవిగా లేదా పూర్తిగా విఫలమైనవిగా చూడటం సరైనది కాదు. అసలు ప్రశ్న ఏమిటంటే, ఆర్థిక వృద్ధి ఫలితాలు సమాజంలోని అన్ని వర్గాలకు సమానంగా చేరేలా విధానాలను ఎలా రూపకల్పన చేయాలి అన్నదే.

**ప్రజాస్వామ్యంలో దేశభక్తి అంటే ఏమిటి?**

దేశభక్తి అంటే కేవలం జెండాను గౌరవించడం, జాతీయ గీతం పాడటం మాత్రమే కాదు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని కోరుకోవడం కూడా దేశభక్తే. నిరుద్యోగిత, ఆకలి, అసమానతలు, రైతుల సంక్షోభం, కార్మికుల సమస్యల గురించి ప్రశ్నించడం దేశ వ్యతిరేకత కాదు; ప్రజాస్వామ్య బాధ్యత.ఏ ప్రభుత్వం అయినా విమర్శలకు అతీతం కాదు. ప్రజల సంక్షేమం కోసం విధానాలను ప్రశ్నించడం, ప్రత్యామ్నాయాలను సూచించడం, హక్కుల కోసం ఉద్యమించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో సహజ ప్రక్రియ. అదే సమయంలో సామాజిక మార్పు రాజ్యాంగబద్ధమైన, శాంతియుత మార్గాల్లోనే జరగాలి.భారతదేశం గొప్ప అవకాశాల దేశం. ప్రపంచంలో అతిపెద్ద యువజన శక్తి మన వద్ద ఉంది. సాంకేతిక సామర్థ్యం, వ్యవసాయ వనరులు, పారిశ్రామిక సామర్థ్యం, ప్రజాస్వామ్య వ్యవస్థ వంటి అనేక బలాలు మనకు ఉన్నాయి. కానీ నిజమైన అభివృద్ధి అంటే కొందరి సంపద పెరగడం కాదు; అందరి జీవన ప్రమాణాలు మెరుగుపడటం.GDP పెరుగుదలతో పాటు ఉపాధి, ఆరోగ్యం, విద్య, పోషకాహారం, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కూడా పెరిగినప్పుడే అభివృద్ధి సంపూర్ణమవుతుంది. దేశం ఎంత ధనవంతమైందన్నది కాకుండా, ఆ సంపద ఎంత న్యాయంగా పంచబడిందన్నదే ఒక నాగరిక సమాజానికి అసలైన కొలమానం. అదే ప్రశ్నను భారతదేశం ఈరోజు తనను తాను అడగాల్సిన సమయం ఆసన్నమైంది.

# సహకార సంఘాల సందడి షురూ..



రాష్ట్రంలో కొత్త పాలసీ విధానంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవ సహకార సంఘాలు, డీసీ ఎంఎస్, డిసిసిబి లకు ఎన్నికలు లేకుండా నామినేటెడ్ విధానంలో పదవులు ఇచ్చేందుకు కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించిన నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో పదవుల సందడి మొదలైంది. ఒక్కొక్క సహకార సంఘంలో చైర్మన్ వైస్ చైర్మన్ సహా 12 మంది డైరెక్టర్ల పదవులు ఉన్న నేపథ్యంలో భారీగా కార్యకర్తలకు పదవులు దక్కనున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నాలుగు జిల్లాలు ఉండగా... కీలకమైన జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ వైస్ చైర్మన్ పదవులకు గట్టి పోటీ నెలకొనే అవకాశం ఉంది. నాలుగు జిల్లాలకు నాలుగు పదవులు ఇచ్చేలా కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించినట్లు కూడా తెలుస్తుంది. అయితే ఇందులో కీలకమైన డిసిసిబి డిసిఎంఎస్ చైర్మన్ పదవులు ఇచ్చే విషయంలో పార్టీకి తలనొప్పి అవుతుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

**ఉమ్మడి జిల్లాలో భారీగా పదవులు...**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 77 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. అలాగే డి సి ఎం ఎస్, డి సి సి బి పాలకవర్గాలు ఉన్నాయి. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో 13 చొప్పున పదవులు ఉండగా... డిసిసిబి డిసిఎంఎస్ లలో 21 చొప్పున పదవులు ఉన్నాయి. రెండున్నర సంవత్సరాల కాలం తర్వాత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సుమారు 1000 మంది కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ పదవులు ఇవ్వనుంది. అనేకమంది మండల స్థాయి నాయకులకు పిఎసిఎస్ పదవులు దక్కనున్నాయి. అలాగే జిల్లా నేతలకు చైర్మన్ వైస్ చైర్మన్ జిల్లా డైరెక్టర్ పదవులు దక్కుతాయి.

**ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జీలు కీలకం...**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సహకార సంఘాల చైర్మన్లు, వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఎంపిక వ్యవహారం జిల్లాకు సంబంధించిన శాసనసభ్యులు నియోజకవర్గాల ఇన్చార్జిలు కీలకంగా మారనున్నారు. ఇప్పటికే అధిష్టానం వీరికి అర్హులైన వారిని గుర్తించి పార్టీకి నమ్మకంగా ఉన్న వారి పేర్లు పంపాలని ఆదేశాలు అందాయి ఈ మేరకు నియోజకవర్గ ఇన్చార్జీలు శాసనసభ్యులు తమకు అనుకూలంగా ఉన్న ముఖ్య నాయకులు కార్యకర్తలు పేర్ల జాబితాలను తయారుచేసి పనిలోపడ్డారు. ఈ క్రమంలోని శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జిలా నివాసాలు ఆశావహుల అభ్యర్థులతో కిటకిటలాడుతున్నాయి. ఉమ్మడి జిల్లాకు సంబంధించి మంచిర్యాల, చెన్నూరు బెల్లంపల్లి ఖానాపూర్ నియోజకవర్గం లో అధికార పార్టీ శాసనసభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నిర్మల్ ముధోల్ ఆదిలాబాద్, బోథ్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల్లో పార్టీకి ఇన్చార్జి కొనసాగుతున్నారు. సిర్పూర్ నియోజకవర్గంలో మాత్రం ఎమ్మెల్సీ నియోజకవర్గ బాధ్యతలు చూస్తున్నారు. వీరు సమర్పించే జాబితాలో ప్రకారమే సంఘాలకు పాలకవర్గాలు ఖరారు చేస్తారని సమాచారం.

సంపదకియం పేజీలో రచనలు పంపవలసిన వాట్సాప్ నంబర్ మెయిల్ ఐడి 9951512539 flashindia999@gmail.com

# ఫాం ల్యాండ్ నయా దందా

**రంగారెడ్డి / మాడ్గుల,ఫ్లాష్ ఇండియా :** జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని కొత్త పుంతలు తొక్కించేందుకు రియల్టర్లు కొంగొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకుంటున్న వ్యాపారులు ఫాం ల్యాండ్ ను 'లక్కీ డ్రా' పేరుతో బురిడీ కొట్టించి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లిలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు నయా దందాకు తెరతీయడం చర్చనీయాంశంగా మారింది. ఫాం ల్యాండ్ దందా అనేదే చట్ట విరుద్ధం కాగా.. లక్కీ డ్రా పేరుతో స్కీం పెట్టి గుంటల లెక్కన బహుమతులు అంటూ నల్లగొండ జిల్లాకు చెందిన కొందరు వ్యాపారులు బరితెగించి మరీ బిజినెస్ చేస్తున్నారు. రియల్ వ్యాపారం ముసుగులో జరుగుతున్న ఈ నయా దందాపై సంబంధిత అధికారులు దృష్టి సారించి ఆదిలోనే అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజానీకం కోరుతోంది.

**లక్కీడ్రా పేరుతో దందా..**

పాత బ్రాహ్మణపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 105లో 2.35 ఎకరాల ఇనాం భూమి ఉంది. ఈ భూమిని ప్రభుత్వం ఎస్సీలకు పంపిణీ చేయగా.. కొందరు ఓఆర్సీ తెచ్చుకొని గతంలో ఇతరులకు తక్కువ ధరకే అమ్ముకున్నారు. ఈ భూములకు నేడు విపరీతమైన డిమాండ్ రాగా.. ప్రస్తుతం ఇందులోనే రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఫాం ల్యాండ్ దందాను చేస్తున్నారు. 'సిద్ధి వినాయక ఎంటర్ ప్రైజెస్' పేరుతో నల్లగొండ జిల్లాకు చెందిన వ్యాపా రులు లక్కీ డ్రా నిర్వహిస్తున్నారు. స్కీం లో చేరే వారు రూ.2,500 చె ల్లించాలని నిర్వాహకులు చెబుతున్నారు. మొత్తం 30 మందికి బహుమతులు ఇస్తామని ప్రచారం చేస్తున్నారు. డ్రాలో గెలుపొందిన వారికి మొదటి బమతి కింద 10 గుంటల భూమిని, ఆతర్వాత వరుసగా గెలుపొందిన 19 మంది సభ్యులకు రూ.5కు గుంటల చొప్పున భూమిని బహుమతిగా ఇస్తామని బ్రోచర్లలో ముద్రించారు. డ్రాలో గెలుపొందిన మిగిలిన పది మందికి తులం సిల్వర్ కాయిన్స్ఇవ్వనున్నట్లు పేర్కొంటున్నారు. అక్టోబర్ 2న లక్కీ డ్రా తీసేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేసున్నారు. అద్భుతమైన అవకాశమని, ఇంత మంచి అవకాశాన్ని మిస్ చేయకండి అంటూ.. ఆన్ లైన్ లోనూ తెగ ప్రచారం చేస్తున్నారు.

**చవకే అని కొంటే కష్టాలే!..**

వెంచర్ చేసి ప్లాట్ల క్రయ విక్రయాలు జరపాలంటే వివిధ శాఖల నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. నాలా ఫీజుతోపాటు గ్రామ పంచాయతీకి 10 శాతం ల్యాండ్ ను రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది. ఇవేమీ లేకుండా డైరెక్ట్‌గా గుంటల లెక్కన అమ్మకాలు జరిపేందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఫాం ల్యాండ్ దందాను చేస్తున్నారు. ఇది చట్ట విరుద్ధమని, భవిష్యత్తులో ఆయా ప్లాట్లలో నిర్మాణాలు చేపట్టాలంటే అనుమతులు పొందే సందర్భంలో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులు చెబుతున్నారు. ఇనాం భూమిని ఓఆర్సీతో క్రయ విక్రయాలు జరుపుకునేందుకు అవకాశం ఉన్నప్పటికీ.. ఆయా భూముల్లో ఎలాంటి వాణిజ్య పరమైన దందాలు చేయడానికి వీలు లేదని రెవెన్యూ అధికారులు పేర్కొంటున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో చవకకే భూమి వస్తోందని ఆశ పడితే మోసపోక తప్పదని రియల్ ఎస్టేట్ రంగం నిపుణులు సైతం హెచ్చరిస్తున్నారు. రియల్ వ్యాపారం ముసుగులో లక్కీ డ్రా పేరుతో జరుగుతున్న మోసాలకు అధికారులు ఆదిలోనే చెక్ పెట్టడంతో ప్రజలు మోసపోరని అంటున్నారు.

# సింగరేణిలో 'గుర్తింపు' గుబులు

**గోదావరిఖని(కరీంనగర్),ఫ్లాష్ ఇండియా :** సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల గుబు లు మొదలైంది. ప్రతి ఎన్నికల సందర్భంలో కార్మిక సంఘాల పదవీకాలం అంశం వివాదాస్పదంగానే మారుతోంది. సింగరేణిలో ఎన్నికలు నిర్వహించే లేబ ర్ కమిషనర్ అధికారులు ఎన్నికల కాల పరిమితి రెండు సంవత్సరాలుగా ప్రకటించి ఎన్నికలు నిర్వహించారు. కానీ మరోసారి ఎన్నికలు జరిగేసరికి నాలుగు సంవత్సరాలు, ఆరు సంవత్సరాల వరకు గెలిచిన సంఘం గుర్తింపు సంఘంగానే ఉంటుంది. ఎన్నికలు జరిగిన రెండేళ్ల తరువాతసింగరేణిలో ప్రతిపక్ష కార్మిక సంఘాలు ఎన్నికలు నిర్వహించాలని డిమాం డ్ చేస్తాయి. ఇప్పుడు ఆ సమయం ఆసన్నమైంది.

**రెండేళ్ల కాలపరిమితితో**

2023 డిసెంబర్‌లో రెండేళ్ల కాలపరిమితితో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ గుర్తింపు కార్మిక సంఘంగా విజయం సాధించింది. దీని ప్రకారం 2025 డిసెంబరులోనే సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరుగాల్సి ఉంది.కానీ 2023 ఎన్ని కల ఫలితాల వెల్లడి తరువాత తొమ్మిది మాసాలకు 2024 సెప్టెంబర్‌లో ఏఐటీ యూసీకి అధికారికంగా లేబర్ కమిషనర్ గుర్తింపు సం ఘంగా పత్రం ఇచ్చిం ది. ఏఐటీయూసీ తమను గుర్తింపు సంఘం గా గుర్తించింది సెప్టెంబరు 2024 అయినందున ఈ యేడాది సెప్టెంబరు వరకు గుర్తింపు సంఘంగా ఉండాలనేది వాదన. దీంతో పాటు గతంలో టీబీజీకేఎస్ రెండుసార్లు విజయం సాధించి ఒకసారి నాలుగేళ్లు, మరో సారి ఆరేళ్లు గుర్తింపు సంఘంగా కొనసాగిందని, తాము 2028 సెప్టెంబరు వరకు గుర్తింపు సంఘంగా కొనసాగుతామని ఏఐటీయూసీ పేర్కొంటోంది. 2023 డిసెంబర్ ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ ఆరు ఏరియాల్లో ప్రాతినిధ్య సంఘంగా గెలిచింది. ఐదు ఏరియాల్లో ఏఐటీయూసీ ప్రాతినిధ్య సంఘంగా నిలుబడడంతో పాటు సింగరేణి వ్యాప్తంగా ఏఐటీయూసీ ఎక్కువ ఓట్లు సాధించింది.ఆరు ఏరియాల్లో తాము విజయం సాధించాము కనుక తమకే గుర్తింపు ఇవ్వాలని ఐఎన్‌టీయూసీ లేబర్ కమిషన్‌తో పాటు అటు సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఐఎన్‌టీయూసీ వాదనను యాజమాన్యం కాదన లేని పరిస్థితి ఏర్పడింది. ఈ వివాదంలో గుర్తింపు పత్రం ఏఐటీయూసీకి దక్కడానికి తొమ్మిది మాసాల ఆలస్యం జరిగింది. ఈయేడు సెప్టెంబరుతో ముగియనుండడంతో సింగరేణిలో ఎన్నికలు జరుగుతాయనే చర్చ మొదలైంది. షెడ్యూల్ ప్రకారం మరో మూడు మాసాల్లో ఎన్నికలు జరుగాల్సి ఉంది.

**గుర్తింపు ఎన్నికలకు రాజకీయ ప్రాధాన్యం**

సింగరేణిపై రాజకీయ పార్టీల దృష్టి కేంద్రీకృతమైంది. ప్రతి రాజకీయ పార్టీకి సింగరేణిలో అనుబంధ కార్మిక సంఘం ఉండడంతో గుర్తింపు సంఘం ఎన్నికలకు ప్రాధాన్యం సంతరించుకున్నది. సరాసరిగా 11 అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు పరోక్షంగా ఉత్తర తెలంగాణలోని సుమారు 25 నుంచి 30 అసెంబ్లీ సెగ్మెంట్లను ప్రభావితం చేసే కోల్‌బెల్ట్ ప్రాంత ప్రజల మనోభావాలను సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల ద్వారా వెల్లడవుతాయి. ఈ నేపథ్యంలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు అన్ని రాజకీయ పార్టీలకు ప్రతిష్టాత్మకమయ్యాయి. 40వేల కార్మికులు గుర్తింపు సంఘం ఎన్నికల్లో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసే అవకాశం ఉండడంతో ఈ ఎన్ని కలను మినీ అసెంబ్లీ ఎన్నికలుగా రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. అయితే సింగరేణిలో షెడ్యూల్ ప్రకారం మరో మూడు నాలుగు మాసాల్లో ఎన్నికలు నిర్వహిస్తారా, వాయిదా వేస్తూ సాగదీస్తారా అనేది ప్రశ్నార్థకంగా మారింది.సింగరేణి ఎన్నికల విషయంలో ఎన్నికల నిర్వహణకు లేబర్ కమిషనర్ ముందుకు వచ్చినప్పటికీ సింగరేణి యాజమాన్యం ఎన్ని కల నిర్వహణకు సంసిద్ధతను ప్రకటించాల్సి ఉంటుంది. ఈ ఎన్నికల నిర్వహణలో ప్రభు త్వ విభాగాల సిబ్బంది పాల్గొనాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికల నిర్వహణపై సానుకూలత వ్యక్తం చేయాల్సి అవసరం ఉంది. ఇప్పుడు సింగరేణిలో నెలకొన్న పరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహించేందుకు అటు ప్రభుత్వం, ఇటు యాజమాన్యం సాను కూలంగా స్పందించే పరిస్థితి లేదు. బొగ్గు మాయం అంశం, సోలార్ టెండర్లలో ఆరోప ణలు, నైనీ, ఓబీ బొగ్గు బ్లాకుల టెండర్ల కుంభకోణం అంశాలపై సింగరేణిలో రాజకీయ వేడి నెలకొంది.ఇలాంటి పరిస్థితుల్లో షెడ్యూ ల్ ప్రకారం సింగరేణిలో ఎన్నికల్లో జరుగుతాయో లేదోనని కార్మికులు చర్చించుకుం టున్నారు. అయితే ఇప్పటికే పలు కార్మిక సంఘాలు షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు నిర్వ హించాలని డిమాండ్ చేసున్నాయి. కోల్‌బెల్ట్ ప్రాంతమంతా కాంగ్రెస్ శాసనసభ్యులు ఉండడం కారణంగా ఐఎన్‌టీయూసీ సైతం ఎన్ని కలు జరిగితే బాగుండుననే సంకేతాలు ఇస్తున్నది. గత ఎన్నికల్లో ఆరు డివిజన్లలో గెలిచి ఏఐటీయూసీకి గట్టి పోటీ ఇచ్చిన ఐఎన్‌టీయూసీ ఎన్నికలు వస్తే తమదే విజయమని భావిస్తున్నది.ప్రభుత్వ వ్యతిరేకత, కుంభకోణాల ఆరోపణల నేపథ్యంలో తమకు ప్రయో జనం జరుగుతుందనే ఆలోచనలో ఇటు బీఆర్ఎస్, టీబీజీకేఎస్ దూకుడును ప్రదర్శిస్తు న్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పనిచేసిన సీపీఐ, కాంగ్రెస్ సింగరేణి ఎన్నికల్లో మాత్రం అనుబంధ కార్మిక సంఘాలు ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీలను పోటీలో దింపాయి. ఈ పరిణామాల నేపథ్యంలో గుర్తింపు సంఘం ఎన్నికలు కార్మిక సంఘాల్లో గుబులు పుట్టిస్తున్నాయి.

# సంక్షేమ పథకాల పురోగతిపై సమీక్ష

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలపై మంత్రి సీతక్క రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈరోజు(మంగళవారం) జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు, జడ్పీ సీఈవోలు, డీఆర్‌డీఓలు, డీపీఓలతో మంత్రి సమావేశమయ్యారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల పురోగతిపై జిల్లాల వారీగా సమీక్ష చేశారు. ఉపాధి హామీ పథకం అమలు, కూలీలకు పనిదినాల కల్పన, పెండింగ్ మెటీరియల్ బిల్లుల చెల్లింపులపై ప్రత్యేక దృష్టి సారించారు. అంగన్‌వాడీ భవనాలు, మహిళా శక్తి భవనాలు, జీపీ కార్యాలయాల నిర్మాణాలపై సమీక్షించారు. జల సంరక్షణ పనులు, చెక్‌డ్యాంల నిర్మాణాలపై అధికారులతో మంత్రి చర్చలు జరిపారు.ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన(పీఎమ్‌కేఎస్‌వై) పనుల అమలుపై మంత్రి సమీక్ష జరిపారు. గ్రామపంచాయతీల పనితీరు, గ్రామ కార్యదర్శుల హాజరుపై సీతక్క ఆరా తీశారు. పారిశుధ్య నిర్వహణ, ఇంటి పన్నుల వసూళ్ల పురోగతిపై చర్చించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులపైనా సమీక్ష చేశారు. స్వచ్ఛభారత్ మిషన్ లక్ష్యాల సాధనపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాకాలంలో తాగునీటి సరఫరాపై మిషన్ భగీరథ అధికారులకు సూచనలు చేశారు.పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు నిరంతర నీటి సరఫరా ఉండాలని సీతక్క ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ రహదారుల నిర్మాణం, మరమ్మతులపై పీఆర్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష చేశారు. మహిళా సంఘాల బలోపేతం, బ్యాంక్ లింకేజీల పెంపుపై సెర్ప్‌తో చర్చించారు. మహిళల జీవనోపాధి అవకాశాల విస్తరణకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరేలా ప్రతి పథకం అమలు కావాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ తెలంగాణ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. అలాగే, గ్రామ స్థాయిలో భూగర్భ జలాలు పెంచే విధంగా 'జలసిరి' పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు.

# పేదల ఇళ్లు కూలిస్తే ఊరుకోం..


**ఖమ్మం ,ఫ్లాష్ ఇండియా :** సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ ఇందిరమ్మ రాజ్యమంటూనే పేదల ఇళ్లు కూలగొడుతోందని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వమైనా పేదలకు అండగా నిలిచి వాళ్లకు గూడు కట్టిస్తుందని తెలిపారు. రెవెన్యూ మంత్రి హయాంలో పేదల ఇళ్లు లాక్కోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఈరోజు (మంగళవారం) ఖమ్మం జిల్లాలో హరీశ్‌రావు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఖమ్మం కలెక్టర్‌తో మాట్లాడి పేదల గూడు లాకుంటే ఊరుకోమని చెప్పామని అన్నారు. ఎవరి స్థలాలు అయితే లాక్కున్నారో.. వారికి వెంటనే స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టివ్వాలని డిమాండ్ చేశారు.

**జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి..**

ఖమ్మంలో జర్నలిస్టులకు తక్షణమే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఖమ్మంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే తానే పోరాడుతానని స్పష్టం చేశారు. తాను దగ్గరుండి ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానని భరోసా కల్పించారు. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్నారని అన్నారు. మరి ఖమ్మం జర్నలిస్టులు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. ఖమ్మం జర్నలిస్టులకు ఎందుకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం లేదని నిలదీశారు.

**రేవంత్‌రెడ్డి పాలనంత బ్లాక్‌మెయిల్..**

ఖమ్మంలో పేదల ఇళ్లు లాక్కుంటే చూస్తూ ఊరుకోమని.. ఎంతటి పోరాటానికైనా వెనుకాడేది లేదని హరీశ్‌రావు స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి తనకు హిట్లర్ ఆదర్శమని చెప్పి హైడ్రా పెట్టారని ఎద్దేవా చేశారు. ఆయనకు కళ్లు నెత్తికెక్కాయని.. అహంకారాన్ని ప్రదర్శించే వాళ్లే హిట్లర్‌ని ఆదర్శంగా తీసుకుంటారని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి పాలనంత బ్లాక్‌మెయిల్ పాలన అయిపోయిందని విమర్శించారు. రేవంత్‌రెడ్డి పాలనలో కనీసం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వని దుస్థితి ఉందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.



# సీనియరైతే పదవి ఇవ్వాలా?

**న్యూ ఢిల్లీ :** కొలీజియం ఎంపికపై సుప్రీంకోర్టు మంగళవారం సంచలన తీర్పు వెలువరించింది. జడ్జీల ఎంపిక విధానం న్యాయ సమీక్షకు అతీతంగా ఉంటుందని స్పష్టం చేసింది. జడ్జీల నియామక ప్రక్రియ సమాచార హక్కు చట్టం కిందికి రాదని జస్టిస్ బి.వి.నాగరత్నతో కూడిన ధర్మాసనం తేల్చి చెప్పింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. జడ్జీల ఎంపిక అనేది పూర్తిగా కొలీజియం అంతర్గత సంతృప్తిపైనే డిపెండ్ అయి ఉంటుందని పేర్కొంది. కొలీజియం నిర్ణయాల్లో జోక్యం చేసుకుని కొత్త సమస్యలను తెచ్చిపెట్టుకోలేమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. సీనియారిటీ ఉన్నంత మాత్రాన హైకోర్టు జడ్జిగా పదోన్నతి పొందే హక్కు లభించదని తేల్చిచెప్పింది. అభ్యర్థి యోగ్యతతో పాటు అర్హత కూడా కొలీజియం పరిశీలిస్తుందని, జడ్జి నియామకానికి కొలీజియం ఆమోదం తెలిపిన తర్వాత.. దానిపై మరోసారి చర్చలు, వాదనలు జరిపే అవకాశం లేదని స్పష్టం చేసింది. తనకంటే జూనియర్లకు పదోన్నతి ఇచ్చారంటూ హిమాచల్ ప్రదేశ్ కు చెందిన సీనియర్ జ్యుడీషియల్ అధికారి దాఖలు చేసిన పిటిషన్ ను ధర్మాసనం కొట్టివేసింది.

# అనర్హులపై పెరిగిన ఫోకస్!

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** చేయూత పెన్షన్ పథకాన్ని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన లైవ్ అథెంటికేషన్ ప్రక్రియ ఫలితాలు ఇస్తోంది. బ్యాంకు ఖాతాల ద్వారా పెన్షన్లు పొందుతున్న 19.04 లక్షలకుపైగా లబ్ధిదారుల్లో ఇప్పటి వరకు దాదాపు 15.93 లక్షల మంది లైవ్ అథెంటికేషన్ పూర్తి చేసుకున్నారు. ఇప్పటివరకు మొత్తం లబ్ధిదారుల్లో 83.88 శాతం మంది లైవ్ అథెంటికేషన్ పూర్తి చేసుకున్నారు. ఇంకా మూడు లక్షలకుపైగా మంది ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. ఈ ప్రక్రియ ద్వారా వేలాది అనర్హులను గుర్తించారు. ప్రజాధనాన్ని కాపాడుతూ, నిజమైన అర్హులకు సంక్షేమ ఫలాలు చేరేలా ప్రత్యేక పరిశీలన కార్యక్రమాన్ని ప్రభుత్వం కొనసాగిస్తోంది. అనర్హులు అనేక మంది చేయూత పింఛన్లు పొందుతున్నారని ఫిర్యాదులు అందిన నేపథ్యంలో లైవ్ అథెంటికేషన్ ప్రక్రియను చేపట్టారు. దీనికి ప్రత్యేక పరికరాలను కొనుగోలు చేసి ఇచ్చారు.

**ఇంటింటికీ వెళ్లి పరిశీలన**

లైవ్ అథెంటికేషన్ సందర్భంగా గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి పరిశీలన చేపట్టారు. ఈ క్రమంలో ఇప్పటికే మరణించిన 41 వేల మందికి పైగా లబ్ధిదారుల పేర్లపై పెన్షన్లు కొనసాగుతున్న విషయం వెలుగులోకి వచ్చాయి. సంబంధిత కుటుంబ సభ్యులు కూడా వారి మరణాన్ని ధృవీకరించారు. అదే విధంగా సుమారు 14 వేల మంది లబ్ధిదారులు ఎక్కడా గుర్తించలేని పరిస్థితి (నాట్ ట్రేసబుల్)లో ఉన్నట్టు తేలింది. మరో 3,475 మంది ప్రస్తుతం ఇతర రాష్ట్రాల్లో నివసిస్తున్నప్పటికీ తెలంగాణలో పెన్షన్లు పొందుతున్నట్టు గుర్తించారు. అలాగే వంద మందికి పైగా లబ్ధిదారులు స్వచ్ఛందంగా తమకు పెన్షన్ అవసరం లేదని చెప్పారు. ఉపాధి లేదా ఇతర ఆదాయ వనరులు లభించడం వల్ల వారు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇంకా సుమారు 10 వేల మంది లబ్ధిదారుల ఆధార్ కార్డులు రద్దు అయినట్టు వెలుగులోకి వచ్చింది. డూప్లికేట్ లేదా బహుళ ఆధార్ కార్డుల కారణంగా ఈ ఆధార్‌లు చెల్లుబాటు కాకపోవడం వల్ల వారి అర్హతలను కూడా ప్రభుత్వం సమీక్షిస్తోంది. ఇప్పటివరకు మొత్తం లబ్ధిదారుల్లో 83.88 శాతం మంది లైవ్ అథెంటికేషన్ పూర్తి చేసుకున్నారు. ఇంకా మూడు లక్షలకుపైగా మంది ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. లబ్ధిదారుల సౌకర్యార్థం ప్రభుత్వం ఇప్పటికే గడువును వారం రోజుల పాటు పొడిగించింది. మంచానికే పరిమితమైన వృద్ధులు, వికలాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారి ఇళ్లకే అధికారులు వెళ్లి లైవ్ అథెంటికేషన్ నిర్వహిస్తున్నారు. గతంలోనూ చేయూత పింఛన్లలో ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే వారికి ఇస్తున్నట్టుగా గుర్తించారు. ప్రభుత్వం నేరుగా బ్యాంకుల అకౌంట్లో చేయూత డబ్బులు జమ చేస్తుంది. అయితే వారు చనిపోయినా, ఇతర రాష్ట్రాలకు వెళ్లినా కూడా వారి సమాచారం లేకపోవడంతో వారి అకౌంట్లో డబ్బులు జమ అవుతూనే ఉన్నాయి.

దీనికి అడ్డుకట్ట వేయడానికి నగరాల్లో చేయూత లబ్ధిదారుల వివరాలపై సర్వే కొనసాగిస్తున్నారు. ఇలా వీరు కూడా వేల సంఖ్యలో ఉన్నారని, వీరికి అడ్డుకట్ట వేయడం ద్వారా అనర్హులైన వారిలో కొత్త వారికి పింఛన్లు ఇవ్వవచ్చని అంచనా వేస్తున్నారు. త్వరలోనే ఈ సర్వే పూర్తి కానుంది.

# కస్టమర్ల ఆరోగ్యంతో ఆటలు..

## 'కంచి కేఫ్', 'కోడికూర చిట్టిగారే' రెస్టారెంట్‌లకు నోటీసులు!

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** సైబరాబాద్ పరిధిలోని రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న రెండు ప్రముఖ రెస్టారెంట్లలో నిబంధనల ఉల్లంఘనలను, తీవ్రమైన లోపాలను గుర్తించి నోటీసులు జారీ చేశారు.


**కంచి కేఫ్ (పుప్పాలగూడ):**

పుప్పాలగూడలోని కంచి కేఫ్‌లో నిర్వహించిన తనిఖీల్లో విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి. కిచెన్, స్టోర్ రూమ్ మధ్య ఓపెన్ డస్ట్‌బిన్లు ఉండటంతో ఆ ప్రాంతమంతా తీవ్ర దుర్వాసన వస్తూ, ఈగలు ముసురుతున్నాయి. స్టోర్ రూమ్ సీలింగ్‌పై దుమ్ము పేరుకుపోగా.. గ్రైండింగ్, కూరగాయలు కట్ చేసే ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండి అపరిశుభ్రంగా మారింది. అంతేకాకుండా, వంటకు ఉపయోగించే కాలీఫ్లవర్‌పై ఫంగస్ పెరిగినట్లు అధికారులు గుర్తించారు. డ్రెయిన్ల వద్ద దుర్వాసన రావడం, ఫ్రిజ్‌లలో నిల్వ చేసిన పిండిపై ఎలాంటి లేబులింగ్ లేకపోవడం గమనించారు. వంటగది, స్టోర్ రూమ్‌లలో ఈగలు, బొద్దింకలు తిరుగుతుండటంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటికి తోడు మెడికల్ ఫిట్‌నెస్, పెస్ట్ కంట్రోల్, వాటర్ టెస్టింగ్, ప్యాకేజింగ్ మెటీరియల్ టెస్టింగ్‌కు సంబంధించిన ఎలాంటి రికార్డులు రెస్టారెంట్ యాజమాన్యం వద్ద అందుబాటులో లేవు. దీంతో ఫుడ్ లేబులింగ్, హౌస్‌కీపింగ్ వెంటనే మెరుగుపరచాలని ఆదేశిస్తూ అధికారులు నోటీసులు ఇచ్చారు.

**కోడికూర చిట్టిగారే (నల్లగండ్ల):**

నల్లగండ్లలోని కోడికూర చిట్టిగారే రెస్టారెంట్‌లోనూ తనిఖీలు కొనసాగాయి. ఇక్కడ నిల్వ ఉంచిన చికెన్, డెజర్ట్స్‌పై ఎలాంటి లేబుల్స్ లేవని అధికారులు గుర్తించారు. ఆ లేబుల్స్ లేని ఆహార పదార్థాలను అక్కడికక్కడే పారవేయించారు. గ్రైండింగ్ ఏరియా సీలింగ్‌పై దుమ్ము పేరుకుపోవడంతో పాటు కిచెన్ సీలింగ్ అంతా పూర్తిగా జిడ్డుగా మారినట్లు కనుగొన్నారు. ఆ జిడ్డును వెంటనే శుభ్రం చేయాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. ఈ రెస్టారెంట్‌లోనూ ఉద్యోగుల మెడికల్ ఫిట్‌నెస్, ప్యాకేజింగ్ మెటీరియల్ టెస్టింగ్ రికార్డులు లేకపోవడంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు తీవ్రంగా పరిగణించి నోటీసులు జారీ చేశారు.



# మెదక్‌లో జంట హత్యల కలకలం..



**సురారం,ఫ్లాష్ ఇండియా :** మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం సురారం గ్రామంలో తీవ్ర కలకలం రేపిన జంట హత్యల కేసులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. గతంలో ప్రాణ స్నేహితులైన శ్రీధర్, ప్రభు (ప్రభాకర్) మధ్య ఉన్న చిన్నపాటి ఆర్థిక వివాదం, ఆపై కుటుంబ గొడవలే ఈ దారుణ హత్యలకు దారితీశాయి. పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం.. శ్రీధర్, ప్రభు గతంలో అత్యంత సన్నిహితంగా ఉండేవారు. ప్రభు బంధువుల నుంచి శ్రీధర్ ఒక ఆటోను ఈఎంఐ పద్ధతిలో తీసుకున్నాడు. అయితే, రెండు నెలల ఈఎంఐ బకాయిల విషయంలో వీరిద్దరి మధ్య గొడవ మొదలైంది. ఈ క్రమంలోనే గతంలో ప్రభు.. శ్రీధర్‌పై హత్యాయత్నానికి కూడా పాల్పడగా, అప్పట్లో పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ గొడవ ఇలా ఉండగానే, శ్రీధర్‌కు వరుసకు చెల్లెలు అయ్యే అమ్మాయిని ప్రభు రెండో పెళ్లి చేసుకున్నాడు. ఈ వివాహంతో ఇద్దరి మధ్య మనస్పర్థలు, పగ మరింత తీవ్రరూపం దాల్చాయి.

**మాట్లాడుకుందామని పిలిచి హత్య..**

ఈ వివాదాలను పరిష్కరించుకోవడానికి నిన్న ఇద్దరూ ఒకచోట కలుసుకుని మాట్లాడుకుందామని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం ఒకరికొకరు లొకేషన్లు షేర్ చేసుకున్నారు. ఈ క్రమంలో చేగుంట మండలం అనంతసాగర్ వద్దకు శ్రీధర్ బైక్‌పై రాగానే.. అప్పటికే పథకం ప్రకారం అక్కడ వేచి ఉన్న ప్రభు, అతని స్నేహితులు ఆటోతో శ్రీధర్ బైక్‌ను బలంగా ఢీకొట్టారు. అనంతరం శ్రీధర్‌ను దారుణంగా హతమార్చి అక్కడి నుంచి పరారయ్యారు. కన్నకొడుకు శ్రీధర్ హత్యకు గురయ్యాడనే విషయం తెలవడంతో ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు ప్రతీకారంతో రగిలిపోయారు. ప్రభుపై కక్షతో అర్ధరాత్రి వేళ అతని తండ్రి యాదగిరిని టార్గెట్ చేసి దారుణంగా హత్య చేశారు. ఎవరికీ అనుమానం రాకుండా


ఉండేందుకు యాదగిరి మృతదేహాన్ని మాసాయిపేట మండలం కొప్పులపల్లి గ్రామ శివారులోని హల్దీవాగులో పడేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాలకు చేరుకుని దర్యాప్తు చేపట్టారు. శ్రీధర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, హల్దీవాగు నుంచి వెలికితీసిన యాదగిరి మృతదేహాన్ని నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ జంట హత్యల నేపథ్యంలో సురారం గ్రామంలో మళ్లీ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.




# ల్యాదల్ల రాజుది సహజ మరణమే

**గీసుకొండ,ఫ్లాష్ ఇండియా :** ల్యాదల్ల రాజు అనుమానాస్పద మరణం కేసుపై పోలీసులు సమగ్ర విచారణ పూర్తి చేశారు. రాజు మరణం కార్డియాక్ అరెస్ట్‌తో కూడిన సహజ మరణమని పరకాల ఏసీపీ సతీష్ స్పష్టం చేశారు. గొర్రెకుంట గ్రామంలో గత సంవత్సరం ల్యాదల్ల రాజు మృతికి సంబంధించిన కేసుపై గీసుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల ఏసీపీ సతీష్ పాల్గొని కీలక వివరాలు వెల్లడించారు. ల్యాదల్ల రాజు మరణంపై పోలీసులు అత్యంత పారదర్శకంగా, చట్టబద్ధంగా విచారణ చేపట్టి పూర్తి చేశారని తెలిపారు. ల్యాబ్ రిపోర్ట్‌లో కార్డియాక్ అరెస్ట్ వల్లనే మరణం సంభవించిందని తేలిందన్నారు. ఈ మొత్తం ప్రక్రియలో పోలీసు శాఖ అన్ని విధాలుగా బాధ్యతాయుతంగా, నిబద్ధతతో వ్యవహరించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మామునూరు ఏసిపి వెంకటేష్ ,తహసిల్దార్ రైయజోద్దీన్, ఎస్సై కుమార్ , అనిల్ మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల కబ్జాను అరికట్టట్టాలని కలెక్టర్ కు వినతి


9292659446
Email: bnprasad9292@gmail.com
B. N. Prasad
Consultancy Activities
& Social Servicas
Regd By Govt Of. INDIA (MSME)No. TS02E0008043
Ram Nagar, Hydera Bad -20,Telangana.
Date 22-06-2026
B.N. Prasad
Social Activist
Sr. Journalist
Zonal Commissioner, Peshi INWARD 22/06/2026 Uppal Zone GHMC

**మేడిపల్లి,ఫ్లాష్ఇండియా ప్రతినిధి :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి సర్వే నెంబర్ 103 లో ప్రభుత్వ స్థలం రోజురోజుకు కనుమరుగవు ఉందని, ప్రభుత్వ స్థలం కబ్జాకు గురికాకుండా కాపాడాలని బిజెపి బిల్డర్ సెల్ కన్వీనర్ పాలకుర్తి శేషగిరిరావు మేడ్చల్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ స్థలాల్లో పేదోడి పేరుతో కొంతమంది దళారులు మేడిపల్లి సర్వేనెంబర్ 103 లో రాత్రి రాత్రి నిర్మాణాలు చేయడం పరిపాటిగా మారింది. ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడాల్సిన ప్రభుత్వ స్థలాలు దళారులు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని, వీటిపై పలుమార్లు మేడిపల్లి తహసిల్దారు,ఆర్ఐల దృష్టికి తీసుకువచ్చిన ప్రభుత్వ స్థలంలోని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలకు వ్యక్తమవుతున్నాయి. మేడిపల్లి ఆర్ ఐ పరోక్షంగా ప్రభుత్వ స్థలంలోని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడమే కాకుండా అందిన కాడికి దండుకుంటూ దళారులకు కొమ్ముకాస్తున్నారని బిజెపి బిల్డర్ సెల్ కన్వీనర్ పాలకుర్తి శేషగిరిరావు ఆరోపించారు. మేడిపల్లి సర్వే నెంబర్ 103 లోని ప్రభుత్వ స్థలాన్ని ప్రభుత్వం ఎవరెవరికి ఎంత కేటాయించిందని నిర్ధారించాలని , గత ప్రభుత్వంలో హెచ్ఎండిఏ ఈ యాక్షన్ పేరిట ప్రైవేటు వ్యక్తులకు విక్రయించిందని, ఈ యాక్షన్ లో కొన్న వ్యక్తులు కొనుగోలు చేసిన స్థలం కంటే అదనంగా కొంత స్థలాన్ని ఆక్రమించుకున్నారని స్థానిక ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వీటిపై పూర్తిస్థాయిలో మేడిపల్లి మండల తహసిల్దార్ సర్వే నెంబర్ 103 లో అక్రమాలను పూర్తిస్థాయిలో పరిశీలించి కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా పాలకుర్తి శేషగిరి రావు రెవెన్యూ అధికారులను కోరారు.

**కలెక్టర్ ఆదేశాలు బేఖాతార్...**

సర్వేనెంబర్ 103 లోని ప్రభుత్వ స్థలం కబ్జా అక్రమ నిర్మాణాలపై మేడిపల్లి తహసిల్దార్, ఆర్ ఐ కి పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో, మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. దీనిపై స్పందిస్తూ జాయింట్ కలెక్టర్ ఎమ్మార్వో కు ఫోన్ చేసి ఫిర్యాదును పరిశీలించవలసిందిగా ఆదేశించగా ఎలాంటి చర్యలు తీసుకోకుండా తహసిల్దార్ ఆర్ఐలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఉన్నతాధికారుల ఆదేశాలను బేకాతర్ చేయడమే అవుతుందని శేషగిరిరావు అన్నారు.

# ఓటు చోరీ...సీటు చోరీ...




**అందోల్,ఫ్లాష్ ఇండియా :** స్పెషల్ ఇంటన్సీవ్ రివిజన్ (ఎస్ఐఆర్) విధానంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఓటు రాజకీయాలకు తేరలేపిందని, ఓట్ల తొలగింపుతో ఓటు చోరీ...సీటు చోరీకి పాల్పడుతుందని ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ విమర్శించారు. సంగారెడ్డి జిల్లా అందోలు నియోజకవర్గం పరిధిలోని సంగుపేటలోని లక్ష్మీదేవి గార్డెన్‌లో నిర్వహించిన ఎస్ఐఆర్ పై బీఎల్ఏలకు అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె ప్రసంగిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియ 2002లోనూ చేపట్టారని, అప్పట్లో దేశంలోని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించాలన్న ఉద్దేశ్యంతో చేపడితే, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఓట్ల తొలగించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని ఆమె అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కును తొలగించడం మానవ హక్కుల ఉల్లంఘనేనని ఆమె అన్నారు. బెంగాల్‌లో కేంద్రం కొత్త విధానాలకు తేరలేపారని, ఓటు హక్కు లేని వారికి రేషన్ బియ్యం కట్‌చేస్తున్నారని, వారికి రక్షణ లేకుండా పోయిందన్నారు. బెంగాల్ రాష్ట్రంలో 30 లక్షల ఓట్లను తొలగించడం మమతా బెనర్జీ ఓటమికి కారణమైందని ఆమె అన్నారు. 2028లో ఎన్నికలుంటే ఎలాగైనా అధికారంలోకి రావాలన్న ఉద్దేశ్యంతో ఇప్పటి నుంచే ఓటరు జాబితాను సిద్ధం చేస్తుందన్నారు. ఓటు చోరీతో పాటు సీటు చోరీకి పాల్పడిందని, మధ్యప్రదేశ్‌లో రాజ్యసభ స్థానానికి తాను వేసిన నామినేషన్‌ను ఎన్నికల కమిషన్‌తో కుమ్మక్కై నామినేషన్‌ను తిరస్కరించి సీటు చోరీకి పాల్పడిందని ఆమె విమర్శించారు. దేశంలో ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, బూత్ లెవెల్ ఏజెంట్‌లు అప్రమత్తంగా ఉండి, ప్రతి ఓటరు నమోదు ప్రక్రియను పర్యవేక్షించాలని ఆమె కొరారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మల, కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి, ఎంపీ సురేష్‌షెట్కార్, ఎమ్మెల్యేలు సంజీవరెడ్డి, రాంమోహన్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావద్, ఫుడ్ కార్పోరేషన్ చైర్మన్ ఫయీం, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, పీసీసీ ఉపాధ్యాక్షుడు సంగమేశ్వర్, మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్‌లు ఎస్.కృష్ణారెడ్డి, ఎ.చిట్టిబాబు, పటాన్‌చెరు కాంగ్రెస్ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, మార్కెట్‌కమిటీ చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి, మాజీ చైర్మన్ మల్లయ్య, సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి, ఎస్.సురేందర్‌గౌడ్, గజ్జాడ కిషన్, కౌన్సిలర్‌లు పి.శ్రీనివాస్, రేఖా ప్రవీణ్, గడ్డం అరుణ్‌కుమార్, మర్రి అరుణ కుమారీ, రాజశేఖర్, కొ అప్షన్ సభ్యుడు ప్రవీణ్‌కుమార్, ఆత్మ కమిటి డైరెక్టర్ చిట్యాల మధు, మాజీ కౌన్సిలర్ లు రంగ సురేష్, నాని నాగరాజ్, దుర్గేష్, లక్ష్మణ్, ప్రవీణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వాన్ని బదానం చేయడమే బీఆర్ఎస్ లక్ష్యం: పీసీసీ అధ్యక్షుడు**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తప్ప మరో పార్టీకి స్థానం లేదని, ఎప్పుడు ఎన్నికలు వచ్చిన కాంగ్రెస్ పార్టీదే విజయమని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. ఎన్నికల్లో ప్రజలికిచ్చిన వాగ్ధానాలలో 70 శాతం నేరవేర్చామని, ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ వంటి ఇతరత్రా వాటిని అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వాన్ని బదానం చేయడమే ప్రధాన లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ వ్యవహరిస్తుందన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిన అక్రమాలు, అరాచకలు, భూదోపిడి, నీళ్ల దోపిడిని ప్రజలు ఇంకా మరిచిపోలేరని, బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని చెప్పుకోవడం మీ భ్రమేనన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓట్లను కొల్లగోట్టడమే లక్ష్యంగా బీజేపీ పెట్టుకుందన్నారు. 2002లో జరిగిన ఎస్ఐఆర్‌లో ఓట్లను చేర్చితే, ప్రస్తుతం బీజేపీ చేపడుతున్న ఎస్ఐఆర్ ఓట్ల తొలగించడమే పనిగా పెట్టుకుందన్నారు. ఓట్ల తొలగింపు జరగకుండా ఓటును కాపాడాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు.

**ఒక్క ఓటు కూడా మిస్ కావొద్దు: మంత్రి దామోదర్**

కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న ఎస్ఐఆర్ విధానంతో అర్హత కలిగిన వారి ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా చూసుకునే బాధ్యత బీఎల్ఏ లదేనని రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర రాజనర్సింహ అన్నారు. దేశ వ్యాప్తంగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 8 పర్యాయాలు స్పెషల్ ఇంటన్సివ్ రివిజన్ చేపట్టారని, కానీ ప్రస్తుతం చేపడుతున్న ఎస్ఐఆర్ మాత్రం భిన్నంగా ఉందన్నారు. ముఖ్యంగా నిరక్ష్యారాసులు, వయోవృద్దులు, రైతులు, వలస కూలీలు తమ ఓటు హక్కును కొల్పోయే ప్రమాదం ఉందని, అలా జరగకుండా బీఎల్ఏలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. వారందరి ఓట్లు పోకుండా జాగ్రత్తగా ఎన్యుమరేషన్ ఫారాలను భర్తీ చేసి బీఎల్ఓలకు అందజేయలన్నారు. ఇ ఓటు హక్కును పొందేందుకు కొత్తగా అర్హత కలిగిన వారితో పాటు ఇప్పటి వరకు ఓట్లు వేసిన వారు కూడా ఎన్యుమరేషన్ ఫారంను తప్పనిసరిగా నింపి ఇవ్వాలన్నారు. లేనట్లయితే ఓటు హక్కును కొల్పోవాల్సి వస్తుందన్నారు. ఎస్ఐఆర్ విధానంపై బీఎల్ఏలకు అవగాహనను కలిగి ఉండాలని, ప్రతి ఓటును కాపాడాల్సిన బాధ్యత మనదేనన్నారు.



# సంచలనం సృష్టించిన హత్య కేసు చేధించిన మెట్ పల్లి పోలీసులు

**మెట్ పల్లి,ఫ్లాష్ ఇండియా :** మెట్ పల్లి పట్టణంలో ఈ నెల 20వ శనివారం దాసరి రాజేంద్రప్రసాద్ అనుమానాస్పద మృతి కేసును హత్యగా తేల్చారు. పట్టణంలోని ఆదర్శనగర్ కు చెందిన దాసరి రాజేంద్రప్రసాద్ (55)అనే బిల్డర్ నూతన నిర్మాణ పనుల కోసం ఉత్తరప్రదేశ్ రాష్టానికి చెందిన గౌతం కుమార్ అనే కార్మికుడిని పనిలో పెట్టుకున్నట్లు మెట్ పల్లి డి.ఎస్.పి ఏ రాములు తెలిపారు. అతడే ఈ కుట్రకు తెరలేపినట్లు చెప్పారు. నిందితుడు గౌతమ్ కుమార్ (23) ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని బర్దిహ్ గ్రామానికి చెందిన వాడన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మెట్ పల్లి పట్టణానికి వలస వచ్చి, ఆదర్శనగర్ లో అద్దెకు ఉంటున్నాడని తెలిపారు. ఇక్కడే టైల్స్, పెయింటింగ్ పనులు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ నెల 20న మృతునితో వాగ్వాదానికి దిగి గొడ్డలితో తలపై బలంగా కొట్టి, మెడలో బంగారు ఎత్తుకెళ్లాడని చెప్పారు. నిందితుడిని అరెస్ట్ చేసి, ఏడు గ్రాముల గోల్డ్ చైన్, ఒక మొబైల్ ఫోన్, ఒక ద్విచక్ర వాహనం, హత్యకు ఉపయోగించిన గొడ్డలి స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసును చేధించడంలో కృషి చేసిన సీఐ సురేష్ బాబు, మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్,ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మండల ఎస్ఐలు, నవీన్, అనిల్ మరియు పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినంధించినట్లు తెలిపారు.

# నిందితుని కఠినంగా శిక్షించాలి




**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** మిర్యాలగూడ పట్టణంలోని కలాల్ వాడలో 45 వ వార్డ్ నందు ఈనెల 5వ తేదీన ముగ్గురి సజీవ దహనానికి కారణమైన నిందితుడు శ్రీకాళహస్తి శిరీష్ కుమార్ ను కఠినంగా శిక్షించాలని బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆధ్వర్యంలో స్థానిక మిర్యాలగూడ పట్టణంలో నీ అమరవీరుల స్థూపం వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. సజీవ దహనమైన వనం చంద్రమ్మ,నక్కలక్ష్మణ్,నక్క ప్రణీత్ ల ఫ్లెక్సీ బ్యానర్ తో ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ల ద్వారా వెంటనే విచారణ జరిపించి నిందితుడు ను కఠినంగా శిక్షించాలని నిరసన నినాదాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బంటు మాట్లాడుతూ భార్య ధనమ్మ పై కోపంగా శ్రీకాళహస్తి శిరీష్ కుమార్ అభం శుభం తెలియని అత్త వనం చందమ్మ,పిల్లలు నక్క లక్ష్మణ్, నక్కా ప్రణీతులను అర్ధరాత్రి పెట్రోల్ పోసి తగలబెట్టడం సహించరానిదని అని అన్నారు. ఇటువంటి నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా వెంటనే విచారణ జరిపించి శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇలాంటి నిందితులకు బెయిల్ రాకుండా న్యాయవాదులు ప్రయత్నం చేయాలని లేకుంటే అతడు బయటికి వచ్చి ధనమ్మ ను ఇబ్బందులకు గురి చేసే అవకాశం ఉంది కాబట్టి ఇలాంటి నిందితులను బెయిల్ రాకుండా న్యాయవాదులు ప్రయత్నం చేయాలని వెంటనే శిక్షపడేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా ఉపాధ్యక్షులు లావురి క్రాంతి కుమార్, వెంకటేష్,పవన్,శ్రీకాంత్ , సందీప్,సునీల్,నాగార్జున, నాగయ్య,లావణ్య,రజిత, ప్రియాంక,సనీత,మాలతి,స్వాతి తదితరులు పాల్గొన్నారు

# చస్తేనే స్పందిస్తారా..?

**గండిపేట,ఫ్లాష్ ఇండియా :** ఎవరైనా చస్తే గాని అధికారులు స్పందించేటట్లు లేరని స్థానికులు, వాహనదారులు ఆర్ అండ్ బి అధికారులపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్ షాకోట్ రఘురామ్ నగర్ సమీపంలో ఉన్న బీజాపూర్ జాతీయ రహదారి అత్యంత ప్రమాదకరంగా మారింది. బండ్లగూడ వైపు నుంచి సన్ సిటీ వైపు వచ్చే మార్గంలో రోడ్డు కుంగిపోవడంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రహదారి రోజురోజుకూ మరింత కుంగిపోతున్నప్పటికీ, ఎప్పటికప్పుడు పర్యవేక్షించి మరమ్మతులు చేపట్టాల్సిన ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు, వాహనదారులు మండిపడుతున్నారు. ప్రతిరోజూ వేలాది వాహనాలు ఈ రహదారిపై రాకపోకలు సాగిస్తుండటంతో ప్రమాద ముప్పు మరింత పెరిగింది.

**నిర్లక్ష్యపు మత్తు వీడండి..**

ప్రమాదకరంగా మారిన ఈ ప్రాంతంలో ఆర్ అండ్ బి అధికారులతో పాటు స్థానిక మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. కుంగిపోయిన ప్రాంతంలో బారికేడ్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. సరైన వీధి దీపాలు లేకపోవడం, రహదారి పక్కనే లోతైన కాలువ ఉండటంతో రాత్రి వేళ ప్రమాదాల అవకాశాలు మరింత పెరిగాయి. ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవించేలోపే సంబంధిత శాఖలు నిర్లక్ష్యపు మత్తు వీడి తక్షణమే మరమ్మతులు చేపట్టి భద్రతా చర్యలు అమలు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు



**నిజామాబాద్,ఫ్లాష్ ఇండియా :** విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చిస్తూ తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. నవీపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కోసం అనువైన పరిస్థితులను కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పబ్లిక్ స్కూల్ కోసం అందుబాటులో ఉన్న స్థలం, ఇతర వసతులను పరిశీలించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని వసతులు, అధునాతన సౌకర్యాలతో నాలుగెకరాల విస్తీర్ణంలో ఒకే చోట ఒకటవ తరగతి నుండి 12 తరగతి వరకు నాణ్యమైన విద్యా బోధన జరిగేలా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే బోధన్ నియోజకవర్గంలో రూ.200 కోట్ల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. అధునాతన వసతులతో ప్రభుత్వం నిర్మించదల్చిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి సమగ్ర ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు తరగతి గదులతో పాటు, ల్యాబ్ రూమ్ లు, లైబ్రరీ, కంప్యూటర్ గదులు, ఆర్.ఓ ప్లాంట్, బోర్ వెల్ తదితర నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అనంతరం కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మమేకం అయ్యారు. పలు ప్రశ్నలు వేస్తూ, విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు. చక్కగా సమాధానాలు చెప్పిన విద్యార్థులకు చాక్లెట్లు, బహుమతులు అందించి ప్రోత్సహించారు. వీరి వెంట జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు ఉన్నారు.

# టీమిండియాకు మరో బిగ్ షాక్..





ఐర్లాండ్‌తో జూన్ 26 నుంచి ప్రారంభం కానున్న రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు ముందు టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఐపీఎల్ 2026 తర్వాత గాయం కారణంగా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఇప్పటికే జట్టుకు దూరం కాగా.. ఇప్పుడు అతనికి ప్రత్యామ్నాయంగా భావిస్తున్న యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి సైతం గాయం కారణంగా ఐర్లాండ్ టూర్‌కు దూరం కానున్నాడు. అంతేకాదు.. నితీష్ ఇంగ్లాండ్ పర్యటనపై కూడా నీలి నీడలు కమ్ముకున్నాయి. గాయం తీవ్రత దృష్ట్యా అతను ఇంగ్లాండ్‌తో జరగబోయే టీ20, వన్డే సిరీస్‌లకు కూడా దూరం కావచ్చునని తెలుస్తోంది. బీసీసీఐ వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం.. నితీష్ రెడ్డి ఎడమ క్వాడ్రిసెప్స్ (తొడ కండరాల) గాయంతో బాధపడుతున్నాడు. దీనివల్లనే అతను ఐర్లాండ్ సిరీస్‌తో పాటు ఇంగ్లాండ్ పర్యటనలోని వైట్ బాల్ సిరీస్‌లకు సైతం అందుబాటులో ఉండటం కష్టమేనని పీటీఐ నివేదించింది. ఇటీవల ముగిసిన భారత్ వర్సెస్ ఆఫ్ఘనిస్తాన్ వన్డే సిరీస్‌లో నితీష్ భాగమయ్యాడు. ఆ సిరీస్‌లో మొదటి, మూడో మ్యాచ్ ఆడిన అతను, జట్టు కాంబినేషన్, ఇతర ఆటగాళ్లకు అవకాశం ఇచ్చే క్రమంలో రెండో మ్యాచ్‌కు దూరంగా ఉన్నాడు. అయితే, ఐపీఎల్ 2026 సీజన్ మొత్తంలో దాదాపు అన్ని మ్యాచ్‌లు ఆడాడు. ప్రస్తుత సమాచారం ప్రకారం.. నితీష్ రెడ్డి స్థానంలో సూర్యాంశ్ శెడ్గేను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. భారత క్రికెట్‌లో హార్దిక్ పాండ్యాకు సరైన 'లైక్-టు-లైక్' రీప్లేస్‌మెంట్ ఎవరైనా ఉన్నారంటే అది నితీష్ రెడ్డి మాత్రమే. అలాంటి ఆటగాడు గాయపడటం టీమిండియాకు పెద్ద మైనస్. ప్రస్తుతం భారత డొమెస్టిక్ సర్క్యూట్‌లో మంచి వేగంతో బౌలింగ్ చేస్తూ, మ్యాచ్‌ను ముగించగల సత్తా ఉన్న పేస్ ఆల్‌రౌండర్లు ఎవరూ అందుబాటులో లేకపోవడం సెలెక్టర్లకు తలనొప్పిగా మారింది. ఈ పరిస్థితుల్లో బీసీసీఐ ఐర్లాండ్ సిరీస్ కోసం ఎవరిని ఎంపిక చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ఈ స్థానానికి సరిపోయే బలమైన పేర్లు ఏవీ రేసులో కనిపించడం లేదు. ఇక, భారత్, ఐర్లాండ్ మధ్య ఈ రెండు టీ20 మ్యాచ్‌లు బెల్‌ఫాస్ట్‌లో జరగనున్నాయి. మొదటి మ్యాచ్ జూన్ 26 శుక్రవారం, రెండో మ్యాచ్ జూన్ 28 ఆదివారం నిర్వహిస్తారు. ఈ యూకే పర్యటనలో భాగంగా ఆ తర్వాత భారత్, ఇంగ్లాండ్‌తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. జూలై 1 నుంచి జూలై 11 వరకు ఈ టీ20లు జరుగుతాయి. అనంతరం జూలై 14 నుంచి 19 వరకు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరగనుంది. ఈ మూడు సిరీస్‌లకు నితీష్ రెడ్డి దూరం కావడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. ఇదిలా ఉంటే, ఇటీవల ప్రకటించిన వన్డే జట్టులో వరుణ్ చక్రవర్తి స్థానంలో హర్షిత్ రాణాను చేర్చిన సంగతి తెలిసిందే.



# విరాట్ జీవితాన్ని మార్చింది ఎవరు?

భారత క్రికెట్‌లో ఫిట్‌నెస్‌కు కొత్త నిర్వచనం చెప్పిన ఆటగాడు ఎవరంటే చాలా మంది వెంటనే విరాట్ కోహ్లీ పేరే చెబుతారు. ఒకప్పుడు చోలే భటూరే, రాజ్మా చావల్ వంటి రుచికరమైన వంటకాలను ఇష్టపడే ఫుడ్ లవర్‌గా ఉన్న విరాట్.. ఇప్పుడు అత్యంత క్రమశిక్షణతో కూడిన ఆహార నియమాలను పాటిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఫిట్‌నెస్ ఐకాన్‌గా నిలిచాడు. అతని శరీరాకృతి, ఎనర్జీ లెవెల్స్, మైదానంలో చూపించే చురుకుదనం వెనుక ఉన్న అసలు రహస్యం ఏమిటి? ఈ మార్పు ఒక్కసారిగా జరిగిందా? లేక మరేదైనా ఉందా ? అనే ప్రశ్నలు అభిమానుల్లో ఎప్పుడూ ఆసక్తిని రేకెత్తిస్తూనే ఉంటాయి. మరి అసలు విషయం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. రీసెంట్ గా సెలబ్రిటీ చెఫ్ అరుణ్ చౌహాన్ వెల్లడించిన వివరాలు ప్రకారం, కెరీర్ ప్రారంభ దశలో విరాట్ పూర్తిస్థాయి తిండిపోతు. చోలే భటూరే, రాజ్మా చావల్ వంటి ఉత్తర భారత వంటకాలంటే అతనికి ప్రత్యేకమైన ఇష్టం. అంతేకాదు, అప్పట్లో మాంసాహారం కూడా తరచూ తీసుకునేవాడు. అయితే కాలక్రమేణా తన జీవనశైలిని పూర్తిగా మార్చుకుని కఠినమైన శాకాహార విధానాన్ని ఎంచుకున్నాడు. ఈ మార్పు వెనుక అనుష్క శర్మ ప్రభావం కూడా ఉందని చెఫ్ వెల్లడించారు. విరాట్ లో ఆలోచనా విధానం, జీవనశైలి, ఆహారపు అలవాట్లలో వచ్చిన మార్పుకు అనుష్క ప్రేరణగా నిలిచిందని చెప్పాడు. ఒకప్పుడు శరీరంలో కండరాలు పెంచుకోవాలనే ఉద్దేశంతో ట్రైనర్ సూచన మేరకు రెడ్ మీట్ ఎక్కువగా తీసుకునేవాడినని, మధ్యాహ్న భోజనంలో గ్రిల్డ్ చికెన్, మాష్డ్ పొటాటోస్, పాలకూర, కూరగాయలు, రాత్రి భోజనంలో సీఫుడ్ తరచుగా ఉండేదని విరాట్ పాత ఇంటర్వ్యూలలో చెప్పడం కూడా జరిగింది. ప్రస్తుతం మాత్రం అతని ఆహారపు అలవాట్లు పూర్తిగా మారిపోయాయి. పనీర్‌కు బదులుగా టోఫూను ప్రాధాన్యంగా తీసుకుంటూ, సలాడ్లు, మొలకలు, పప్పులు, తాజా కూరగాయలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకుని పూర్తి శాకాహారిగా మారిపోయాడు విరాట్. అయితే ఇన్ని మార్పులు వచ్చినా తన చిన్ననాటి ఇష్టమైన చోలే భటూరేపై ప్రేమ మాత్రం తగ్గలేదట. అవకాశం దొరికితే దానిని 'చీట్ మీల్'గా ఇప్పటికీ ఆస్వాదించాలని అనుకుంటాడని చెఫ్ తెలిపారు. క్రికెట్‌లో రికార్డులతో పాటు ఫిట్‌నెస్‌లోనూ ఆదర్శంగా నిలిచిన విరాట్ కోహ్లీ ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తిగా మారింది. ఆహారపు అలవాట్లు మార్చుకుంటే శరీరంలోనే కాదు, ఆలోచనల్లో కూడా ఎంత పెద్ద మార్పు వస్తుందో అతని జీవితం మరోసారి నిరూపిస్తోంది. ఇక మైదానంలో అదే ఫిట్‌నెస్‌తో ఇంకా ఎన్నో రికార్డులు సృష్టించాలని అభిమానులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఫ్రాన్స్ చేతిలో ఇరాక్ చిత్తు



ఫిఫా వరల్డ్‌కప్‌లో ఫ్రాన్స్ జట్టు మరోసారి తన విశ్వరూపాన్ని ప్రదర్శించింది. ఆ జట్టు స్టార్ స్ట్రైకర్ క్యిలియన్ ఎంబాపె అద్భుతమైన ఆట తీరుతో మెరిపించడంతో, ఇరాక్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫ్రాన్స్ 3-0 గోల్స్ భారీ తేడాతో ఘన విజయం సాధించింది. సూపర్ ఫామ్‌లో ఉన్న ఎంబాపె ఈ మ్యాచ్‌ను ఒంటిచేత్తో ఫ్రాన్స్ వైపు తిప్పేశాడు. ఫ్రాన్స్ జట్టు మ్యాచ్ మొదటి నుంచే ఇరాక్‌పై పూర్తి ఆధిపత్యం చెలాయించింది. ఆట 14వ నిమిషంలోనే ఎంబాపె ఫ్రాన్స్‌కు మొదటి గోల్ అందించగా, ఆ తర్వాత 54వ నిమిషంలో మరో అద్భుత గోల్ వేసి జట్టును తిరుగులేని స్థితికి చేర్చాడు. ఆ వెంటనే 66వ నిమిషంలో ఉస్మాన్ డెంబెలె కూడా ఒక గోల్ కొట్టడంతో ఫ్రాన్స్ 3-0తో సులభ విజయాన్ని అందుకుంది.


**వర్షం పడినా తగ్గని జోరు**

ఈ మ్యాచ్ జరుగుతున్న సమయంలో వాతావరణం అనుకూలించలేదు. భారీ వర్షం కారణంగా దాదాపు 2 గంటల పాటు మ్యాచ్‌ను నిలిపివేయాల్సి వచ్చింది. అయితే వాతావరణం శాంతించిన తర్వాత మైదానంలోకి దిగిన ఫ్రాన్స్ ఆటగాళ్లు ఏమాత్రం పట్టు కోల్పోకుండా, మరింత పుంజుకుని ఇరాక్‌కు అస్సలు అవకాశం ఇవ్వకుండా మ్యాచ్‌ను ముగించారు.

**పాయింట్ల పట్టికలో టాప్**

ఈ విజయంతో ఫ్రాన్స్ జట్టు ఆడిన 2 మ్యాచుల్లోనూ గెలిచి, మొత్తం 6 పాయింట్లతో గ్రూప్ స్టేజ్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. స్టార్ ప్లేయర్ ఎంబాపె ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు మొత్తం 16 గోల్స్ వేసి బెస్ట్ ఫామ్‌లో దూసుకుపోతున్నాడు.


# క్రికెట్ చరిత్రలో సరికొత్త రికార్డు..




భారత క్రికెట్ చరిత్రలో సరికొత్త రికార్డు చోటు చేసుకుంది. అత్యంత పిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చుకున్న యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ సరికొత్త మైలురాయిని అందుకున్నారు. కేవలం 15 ఏళ్ల ప్రాయంలోనే అతను అధికారికంగా 'టీమ్ ఇండియా' (ఇండియన్ క్రికెట్ జెర్సీ) ను అందుకుని సరికొత్త చరిత్ర సృష్టించారు. ఐసీసీ తదుపరి సిరీస్‌ల కోసం భారత జట్టుకు ఎంపికైన అత్యంత పిన్న వయస్కుడిగా వైభవ్ ఈ గౌరవాన్ని దక్కించుకున్నారు. ఈ క్రమంలో ఇండియన్ జెర్సీ ని అందుకున్న అనంతరం వైభవ్ సూర్యవంశీ భావోద్వేగానికి లోనయ్యారు. చిన్నతనం నుండి దేశం తరఫున ఆడాలనే తన కల ఈ రోజు జెర్సీని చేతపట్టుకోవడంతో నిజమైందని, ఈ జెర్సీని ధరించడం తన జీవితంలో అత్యంత గర్వించదగ్గ క్షణమని ఆయన పేర్కొన్నారు. కాగా వైభవ్ కు జెర్సిని అధికారికంగా అందించడంపై బీసీసీఐ ఓ వీడియోను విడుదలు చేసింది.


# బిజినెస్

## ఏఐ కారణంగా లేఆఫ్స్..




అంతర్జాతీయ టెక్ దిగ్గజ సంస్థ ఒరాకిల్ ఇటీవల కాలంలో ఏఐ కేంద్రంగా తన కార్యక్రమాలను పునర్ వ్యవస్థీకరిస్తోంది. ఈ నేపథ్యంలో 2026 ఆర్థిక సంవత్సరంలో 21 వేల మంది ఉద్యోగులను తొలగించాల్సి వచ్చిందని ఒరాకిల్ తన వార్షిక నివేదికలో పేర్కొంది. భవిష్యత్తులో మరిన్ని లేఆఫ్స్‌కు అవకాశం కూడా ఉందని పేర్కొంది. ఏడాది కాలంలో తమ సంస్థలో ఉద్యోగుల సంఖ్య 13 శాతం తగ్గిందని పేర్కొంది. గతేడాది ప్రపంచవ్యాప్తంగా ఒరాకిల్ ఉద్యోగుల సంఖ్య దాదాపు1.62 లక్షలు కాగా ఈ ఏడాది మే 31 నాటికి 1,41,000లకు పడిపోయింది. సోమవారం ఒరాకిల్ తన వార్షిక నివేదికను విడుదల చేసింది. తమ కార్యకలాపాల్లో ఏఐ పాత్ర పెరగడంతో ఉద్యోగుల సంఖ్యలో కోత పడిందని చెప్పింది. మేనేజ్‌మెంట్, ఉత్పత్తుల్లో మార్పులు, పనితీరు సంబంధిత అంశాలు, వ్యూహాత్మక మార్పులు, ఇతర సంస్థల కొనుగోళ్లు వంటివి కూడా లేఆఫ్స్‌కు కారణమని తెలిపింది. వాస్తవానికి ఒరాకిల్‌లో కీలక మార్పులు రానున్నాయని సంస్థ మార్చిలోనే పేర్కొంది. ఏఐ డేటా సెంటర్ల విస్తరణకు నిధుల కొరత ఏర్పడిన నేపథ్యంలో ఉద్యోగుల సంఖ్య తగ్గించే అవకాశం ఉందని వెల్లడించింది. ఒకప్పుడు డేటాబేస్ సాఫ్ట్‌వేర్ సంస్థగా ఉన్న ఒరాకిల్ ఏఐ జమానాలో కీలక మార్పులకు లోనవుతోంది. సంస్థ చైర్మన్ లారీ ఎల్లిసన్ సారథ్యంలో ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ రంగాల్లో మేటి కంపెనీగా ఎదిగేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో సంస్థలో మునుపెన్నడూ లేని మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఓపెన్ ఏఐ లాంటి సంస్థల ఏఐ వర్క్ లోడ్స్‌కు అవసరమైన స్థాయిలో భారీ డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తోంది. ఈ రంగంలో ఇప్పటికే వేళ్లూనుకున్న అమెజాన్, మైక్రోసాఫ్ట్ సంస్థల ఆధిపత్యానికి ఒరాకిల్ సవాలు విసిరేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో మౌలిక వసతుల ఏర్పాటుకు కావాల్సిన నిధుల కోసం రుణాలపై ఒరాకిల్ ఎక్కువగా ఆధారపడుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో 70 బిలియన్ డాలర్ల క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ ఉండవచ్చని సంస్థ అంచనా వేసింది. డెట్, ఈక్విటీల ద్వారా 40 బిలియన్ డాలర్ల నిధుల సమీకరణకు సిద్ధమైంది. లేఆఫ్స్ నేపథ్యంలో ఉద్యోగులకు సెవరెన్స్ ప్యాకేజీల కింద సంస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ 1.84 బిలియన్ డాలర్లను చెల్లించింది.

# నిపుణుల హెచ్చరిక




జూన్ నెల కూడా ముగిసిపోతోంది. కానీ ఇప్పటి వరకు ఆశించిన స్థాయిలో వర్షాలు మాత్రం కురవలేదు. దేశంలో చాలా రాష్ట్రాల్లో రుతుపవనాలు కూడా ప్రవేశించలేదు. ప్రవేశించిన రాష్ట్రాల్లో కూడా వర్షాలు కురవడం లేదు. అన్నదాతలు, ప్రజలు ఆకాశం వైపు చూస్తున్నారు. వరుణుడి కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ఈ ఏడాది సూపర్ ఎల్‌నినో ఉందని.. ఈ కారణంగా వర్షాలు అంతంత మాత్రంగానే ఉంటాయని ఐఎండీ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ కూడా వార్నింగ్ ఇచ్చింది. భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం బలమైన మౌలిక అంశాలతో ముందుకు సాగుతున్నప్పటికీ.. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఆశించిన స్థాయిలో లేకపోతే వృద్ధి, ద్రవ్యోల్బణంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని భారతీయ రిజర్వ్ బ్యాంక్ జూన్ బులెటిన్‌లో ప్రచురించిన 'స్టేట్ ఆఫ్ ది ఎకానమీ' వ్యాసం పేర్కొంది. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు ఇంకా సున్నితంగానే ఉన్నాయని, పశ్చిమాసియాలో అమెరికా-ఇరాన్ మధ్య తాత్కాలిక శాంతి ఒప్పందం కుదిరినప్పటికీ భౌగోళిక ఉద్రిక్తతలు, వాణిజ్య అంతరాయాలు పూర్తిగా తొలగిపోలేదని ఆ వ్యాసం వెల్లడించింది. "అమెరికా-ఇరాన్ మధ్య తాత్కాలిక శాంతి ఒప్పందం కొంత ఊరటనిచ్చినప్పటికీ ప్రపంచ ఆర్థిక పరిస్థితులు ఇంకా బలహీనంగానే ఉన్నాయి" అని వ్యాస రచయితలు పేర్కొన్నారు. ఈ ఒప్పందం విఫలమైతే ద్రవ్యోల్బణ అంచనాలు పెరగడం, ఇంధన మౌలిక సదుపాయాలకు అంతరాయం కలగడం, పెట్టుబడుల ఆలస్యం, ఆహార భద్రత సమస్యలు, ఆర్థిక స్థిరత్వంపై ప్రభావం వంటి అనేక ప్రమాదాలు తలెత్తవచ్చని హెచ్చరించారు. ఇలాంటి అంతర్జాతీయ అనిశ్చితుల మధ్య కూడా భారత ఆర్థిక వ్యవస్థ 2025-26 ఆర్థిక సంవత్సర నాలుగో త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధిని నమోదు చేసిందని ఆర్‌బీఐ పేర్కొంది. ముఖ్యంగా ప్రైవేట్ వినియోగం, స్థిర పెట్టుబడుల పెరుగుదల ఈ వృద్ధికి ప్రధాన కారణాలుగా నిలిచాయని తెలిపింది. అలాగే 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి రెండు నెలలకు సంబంధించిన అధిక-ఆవృత్తి (హై-ఫ్రీక్వెన్సీ) సూచికలు కూడా ఆర్థిక కార్యకలాపాలు స్థిరంగా కొనసాగుతున్నాయని సంకేతాలు ఇస్తున్నాయని పేర్కొంది. మే నెలలో ద్రవ్యోల్బణం కొంత పెరిగినప్పటికీ.. వినియోగదారుల ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం ఇప్పటికీ నియంత్రణలోనే ఉందని వెల్లడించింది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రవాహం, తగిన విదేశీ మారక నిల్వల కారణంగా భారత బాహ్య రంగం కూడా స్థిరంగా ఉందని ఆర్‌బీఐ విశ్లేషించింది. "ప్రపంచంలోని అనేక దేశాలతో పోలిస్తే భారతదేశం బలమైన ఆర్థిక పునాదులతో ఈ సంక్షోభ పరిస్థితుల్లోకి ప్రవేశించింది. అందువల్ల బాహ్య షాక్‌లను తట్టుకునే సామర్థ్యం భారత్‌కు ఎక్కువగా ఉంది" అని వ్యాసంలో పేర్కొన్నారు. అయితే ఈ వ్యాసంలో వ్యక్తం చేసిన అభిప్రాయాలు రచయితల వ్యక్తిగత విశ్లేషణ మాత్రమేనని, అవి రిజర్వ్ బ్యాంక్ అధికారిక అభిప్రాయాలుగా పరిగణించరాదని ఆర్‌బీఐ స్పష్టం చేసింది.

# భారీగా తగ్గిన బంగారం, వెండి



నిన్న రూ.2000 మేర పెరిగిన 10 గ్రాముల బంగారం ధర.. నేడు అదే స్థాయిలో తగ్గింది. మంగళవారం ఉదయం 10 గంటల సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్లో24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.2070 మేర తగ్గింది. ప్రస్తుత ధర రూ.1,45,910 గా ఉంది. అలాగే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1900 వరకూ తగ్గగా.. నేటి ధర రూ.1,33,750గా ఉంది. తగ్గిన ధరలకు జీఎస్టీ, మేకింగ్ ఛార్జీలు అదనంగా ఉండనున్నాయి. మరోవైపు కిలో వెండి ధర ఒక్కరోజే రూ.5000 పతనమై.. ప్రస్తుతం రూ.2,50,000గా ఉంది. తెలుగురాష్ట్రాల్లో ప్రాంతాలను బట్టి ఈ ధరల్లో తేడాలు ఉండవచ్చు. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో బంగారం నిధులు ఉన్నాయన్న వార్తలు.. ధరల తగ్గుదలకు పరోక్షంగా కారణమైంది. లోకల్ గా బంగారం నిల్వలు లభ్యమైతే.. ఇంపోర్ట్స్ తగ్గుతాయి. ఫలితంగా బంగారం ధర అమాంతం పడిపోయే ఛాన్సుంది. ఈ క్రమంలో ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టుబడులకు పెద్దగా ఆసక్తి చూపకపోగా.. ప్రాఫిట్స్ తీసుకునే పనిలో ఉన్నట్లు సమాచారం. ఇక డిమాండ్ ను బట్టీ కూడా బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు నమోదవ్వడం తెలిసిన విషయమే.

# మళ్ళీ ప్రారంభమైన టెలిగ్రామ్ సేవలు




నీట్ పేపర్ లీకేజీ కేసు వివాదం నేపథ్యంలో దేశంలో వారం రోజుల పాటు నిలిచిపోయిన ప్రముఖ మెసేజింగ్ యాప్ 'టెలిగ్రామ్' సేవలు మళ్లీ ప్రారంభమయ్యాయి. జూన్ 16వ తేదీ నుండి జూన్ 22వ తేదీ వరకు భారత్‌లో టెలిగ్రామ్‌పై విధించిన బ్యాన్ గడువు ముగియడంతో, యాప్ సేవలు తిరిగి యథాతథంగా పని చేస్తున్నాయి.

**వారం తర్వాత పనిచేస్తున్న యాప్**

నీట్ పరీక్ష పేపర్ల లీకేజీ దర్యాప్తులో భాగంగా కేంద్ర ప్రభుత్వం భారత్‌లో టెలిగ్రామ్ యాప్‌ను వారం రోజుల పాటు నిషేధించిన సంగతి తెలిసిందే. సోమవారం రాత్రితో ఈ నిషేధ గడువు ముగిసింది. దీంతో జూన్ 23 తెల్లవారుజాము నుంచి నుండి దేశవ్యాప్తంగా టెలిగ్రామ్ సేవలు మళ్లీ అందుబాటులోకి వచ్చాయి. యాప్ ఇప్పుడు ఎలాంటి అంతరాయం లేకుండా సాధారణంగా పనిచేస్తోందని, మెసేజ్‌లు పంపడం, అందుకోవడం వీలవుతోందని పలువురు వినియోగదారులు సోషల్ మీడియా ద్వారా వెల్లడిస్తున్నారు.

**ప్లే స్టోర్‌లో ఇంకా రాని అప్‌డేట్**

టెలిగ్రామ్ సేవలు మళ్లీ రన్ అవుతున్నప్పటికీ, గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్‌లో మాత్రం ఈ యాప్‌కు సంబంధించిన కొత్త అప్‌డేట్‌లు గానీ, కొత్తగా డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం గానీ ఇంకా పూర్తిగా అందుబాటులోకి రాలేదు. ఈ సాంకేతిక ప్రక్రియ పూర్తి కావడానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఫోన్లలో ముందే ఇన్‌స్టాల్ అయి ఉన్న యాప్‌లు మాత్రం ఎలాంటి ఇబ్బంది లేకుండా పనిచేస్తున్నాయి.




# ఈ వారం ఓటీటీలోకి





ఈ వారం ఓటీటీ ప్రియుల ముందుకు రెండు బ్లాక్ బస్టర్ చిత్రాలు రాబోతున్నాయి.

**బ్లాస్ట్:** సీనియర్ నటుడు, యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా తాజాగా 'బ్లాస్ట్' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ప్రీతి ముకుందన్, అభిరామి, జాన్ కొక్కెన్ కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి సుభాష్ కె. రాజ్ దర్శకత్వం వహించారు. పెద్దగా అంచనాలు లేకుండా మే 28వ తేదీన థియేటర్లలో విడుదలైన ఈ సినిమా, రిలీజ్ అనంతరం మంచి టాక్‌ను సొంతం చేసుకుని భారీ కలెక్షన్లను రాబట్టింది. ఇప్పుడు ఈ మూవీ ఓటీటీ రిలీజ్‌కు సిద్ధం అయింది. ఈ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ సంస్థ సొంతం చేసుకోగా.. జూన్ 25 నుంచి తమిళ్, హిందీ, తెలుగు, కన్నడ, మలయాళం భాషల్లో విడుదల కాబోతున్నట్లు అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇచ్చింది. ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మించిన ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందించారు.

**అవతార్ 3:** జేమ్స్ కామెరాన్ దర్శకత్వంలో తెరకెక్కిన అద్భుతకావ్యం 'అవతార్'. ఈ విజువల్ వండర్ నుంచి వచ్చిన రెండు భాగాలు రూ.కోట్లల్లో వసూలు రాబట్టాయి. దీంతో మూడో భాగం 'అవతార్ – ఫైర్ అండ్ యాష్'ను కూడా గతేడాది ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు మేకర్స్. ఆడియన్స్‌ను మరో లోకంలోకి తీసుకెళ్లిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయాన్ని సాధించింది. ఇప్పుడు డిజిటల్ ఆడియన్స్ ముందుకు వచ్చేందుకు సిద్ధం అయింది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ భారీ ధరకు సొంతం చేసుకోగా.. ఈ నెల 24 నుంచి తెలుగు, తమిళ, ఇంగ్లీష్, హిందీ భాషల్లో అందుబాటులోకి రానున్నట్లు అఫీషియల్‌గా ప్రకటించారు.

# ఆ అనూభూతిని ఏది రిప్లేస్ చేయలేదు..

బాలీవుడ్ యంగ్ హీరోయిన్ అనన్య పాండే వరుస సినిమాలు చేస్తున్నప్పటికీ సరైన హిట్ పడక అమ్మడు తీవ్ర నిరాశలో ఉన్నారు. ఇక ఇటీవల ఆమె నటించిన 'చాంద్ మేరా దిల్' అలాగే కార్తీక్ ఆర్యన్‌తో చేసిన 'తూ మేరి మైన్ తేరా..' ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయాయి. దీంతో వరుస ఫ్లాపులు అందుకున్న అనన్య పాండే తదుపరి చిత్రం విషయంలో అచీతూచీ అడుగులు వేస్తున్నారు. ఈనేపథ్యంలో.. తాజాగా, ఆమె ముంబైలో జరిగిన 'బ్యూటీవర్స్' అనే ఒక పెద్ద ఫ్యాషన్ ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఇక ఇందులో హీరోయిన్ల అందంపై, వారు బయట ఎలా కనిపిస్తున్నారు అనే దానిపై జనాలు ఎప్పుడూ జడ్జ్ చేస్తూ ఉంటారు కదా? అని అడిగిన ప్రశ్నకు అనన్య చాలా సింపుల్‌గా సమాధానం ఇచ్చారు. "ఇది ఎప్పటి నుంచో జరుగుతోంది, నేను ఏదో ఒక మాట చెబితే రాత్రికి రాత్రే మారిపోదు. కానీ నా చేతుల్లో ఉన్నది నేను చేయగలను. ఇలాంటి పెద్ద ఈవెంట్స్ ఉన్నప్పుడు బాగా మేకప్ వేసుకుని గ్లామరస్‌గా తయారవుతాను.



# జీవించేశారు అన్నయ్యా!




టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డుల వేటకు మెగాస్టార్ చిరంజీవి సిద్ధమవుతున్నారు. 'వాల్తేరు వీరయ్య' వంటి హిట్ తర్వాత మెగాస్టార్, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ #ChiruBobby2 / #Chiru158. ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత వెంకట్ కె. నారాయణ అత్యంత ప్రతిష్టాత్మకంగా, భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే ట్రేడ్ వర్గాల్లో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఒక అదిరిపోయే అప్‌డేట్‌తో పాటు మేకర్స్ వదిలిన బిహైండ్-ది-సీన్స్ వీడియో ప్రస్తుతం ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. ఈ సినిమా షూటింగ్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇప్పటికే పొల్లాచ్చి పరిసర ప్రాంతాలలో ప్లాన్ చేసిన మొదటి షెడ్యూల్‌ను చిత్ర యూనిట్ విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఈ షెడ్యూల్‌లో మెగాస్టార్‌పై కొన్ని హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్సులతో పాటు ప్రధాన తారాగణం పాల్గొన్న కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించారు. పొల్లాచ్చి షెడ్యూల్ ముగియడంతో ఏమాత్రం గ్యాప్ తీసుకోకుండా ఈ రోజు నుంచే హైదరాబాద్‌లో సరికొత్త షెడ్యూల్‌ను ప్రారంభించింది చిత్ర బృందం. ఈ తాజా షెడ్యూల్‌లో సినిమా కథకు వెన్నెముకలా నిలిచే ప్రధాన టాకీ పార్ట్, కొన్ని భారీ యాక్షన్ ఘట్టాలను షూట్ చేయనున్నారు.

# అసలు ఏం జరుగుతోంది?



విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంట అంటే తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకమైన క్రేజ్. ఇప్పటికే ఈ ఇద్దరూ కలిసి నటించిన సినిమాలు మంచి ఆదరణ పొందడంతో, మూడోసారి వీరిద్దరూ జతకట్టిన 'రణబలి'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ తెరకెక్కిస్తున్న ఈ పాన్ ఇండియా పీరియాడిక్ యాక్షన్ డ్రామా అనౌన్స్ అయినప్పటి నుంచే మంచి బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ సినిమా సెప్టెంబర్ 11న విడుదల కానుందని చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. అయితే ఇప్పుడు ఈ విడుదల తేదీపై కొత్త చర్చ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. తాజా సమాచారం ప్రకారం 'రణబలి' అనుకున్న తేదీకి ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు తగ్గినట్లు ప్రచారం జరుగుతోంది. సెప్టెంబర్ 11 విడుదలను వాయిదా వేసి అక్టోబర్‌లో కొత్త తేదీని ఖరారు చేసే దిశగా నిర్మాతలు ఆలోచిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే ఈ విషయంపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీంతో అభిమానులు కూడా ఆఫీషియల్ అనౌన్స్మెంట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇటీవల కాలంలో భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రాల విషయంలో విడుదల తేదీల్లో మార్పులు జరగడం కొత్త విషయం కాదు. షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు, విజువల్ ఎఫెక్ట్స్ వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని నిర్మాతలు చివరి నిమిషంలోనూ నిర్ణయాలు మార్చడం చూస్తూనే ఉన్నాం. అదే తరహాలో 'రణబలి' విషయంలో కూడా జరుగుతున్నట్లు తెలుస్తోంది. మైత్రి మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని భారీ వ్యయంతో నిర్మిస్తోంది. తెలుగు, హిందీతో పాటు పలు భారతీయ భాషల్లో ఈ సినిమాను విడుదల చేయబోతున్నారు. విజయ్ దేవరకొండ కెరీర్‌లో అత్యంత భారీ చిత్రాల్లో ఒకటిగా 'రణబలి' నిలవనుండగా, రష్మిక మందన్నతో ఆయన కెమిస్ట్రీ మరోసారి ప్రేక్షకులను అలరిస్తుందనే నమ్మకం అభిమానుల్లో కనిపిస్తోంది. ప్రస్తుతం విడుదల తేదీ మార్పుపై జరుగుతున్న ప్రచారంలో ఎంతవరకు నిజం ఉందో తెలియాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే. అప్పటి వరకు 'రణబలి' రిలీజ్ డేట్‌పై నెలకొన్న ఉత్కంఠ మాత్రం కొనసాగనుంది.

# ఫైనల్ కాపీ చూసి ఎంతో ఏడ్చాను..

యంగ్ హీరోయిన్ మమితా బైజు ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ సందడి చేస్తుంది. 'ప్రేమలు' సినిమాతో తమిళం, కన్నడ, తెలుగులో ఫుల్ క్రేజ్ తెచ్చుకున్న ఈ అమ్మడు చేతిలో ప్రస్తుతం.. ఇరుందు వానం, జననాయగన్, విశ్వనాథ్ అండ్ సన్స్ తో పాటు పలు చిత్రాలు ఉన్నాయి. ఇక తాజాగా ఈ అమ్మడు పుట్టిన రోజు సందర్భంగా ఆమె నటిస్తున్న వరుస చిత్రాల నుంచి స్పెషల్ పోస్టర్లు రిలీజ్ చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు మేకర్స్. ఇదిలా ఉంటే.. మమిత నటిస్తున్న 'ఇరుందువానం' సినిమా షూటింగ్ కంప్లీట్ కాగా.. రిలీజ్‌కు సిద్ధం అవుతున్నది. ఈ క్రమంలోనే తాజా ఇంటర్వ్యూలో ఈ మూవీకి తనో ఎంతో కనెక్ట్ అయినట్లు చెప్పుకొచ్చింది. 'నేను నటిస్తున్న చిత్రాల్లో దర్శకుడు రామ్‌కుమార్ దర్శకత్వంలో వస్తున్న 'ఇరుందువానం' ఒకటి. ఈ సినిమా ఫైనల్ కాపీ చూస్తున్నప్పుడు నేను కన్నీళ్లు పెట్టుకున్నాను. గత మూడేళ్లుగా మేము ఈ సినిమా కోసం పని చేస్తున్నాము. ఈ ప్రయాణంలో మేము ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాము. ఆ కష్టాలన్నింటినీ దాటి, పూర్తయిన సినిమాను చూస్తున్నప్పుడు నాకు చాలా భావోద్వేగం కలిగింది, దాంతో నేను ఎంతో ఏడ్చాను' అంటూ చెప్పుకొచ్చింది.



# అక్టోబరు 2 రిలీజ్ కష్టమే?




విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న క్రేజీ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ "ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47. సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ సినిమాను అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా విడుదల చేయబోతున్నట్లు ఇటీవల వార్తలు వినిపించాయి. కానీ పరిస్థితులు చూస్తుంటే అందుకు అనుగుణంగా లేవు అనే టాక్ వినిపిస్తోంది. ఫిల్మ్ నగర్ వర్గాల్లో ఈ సినిమా విడుదలపై ఒక షాకింగ్ గాసిప్ గట్టిగా వినిపిస్తోంది. ఈ మోస్ట్ అవేటెడ్ మూవీ అనుకున్న సమయానికి రావడం లేదని వాయిదా పడే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని టాక్ నడుస్తోంది. ఈ సినిమా షూటింగ్ లో కొన్ని అవాంతరాలు ఎదురయ్యాయని, కొన్ని సీన్స్ రీ షూట్ చేస్తున్నారని అక్టోబర్ 2లు షూటింగ్ ఫినిష్ అయ్యే అవకాశం లేదని టాక్. ఒకవేళ ఈ అక్టోబర్ లాంగ్ వీకెండ్ డేట్‌ను గనుక మేకర్స్ మిస్ చేసుకుంటే.. ఆ తర్వాత ఈ ఏడాదిలో సరైన విండో దొరకడం కష్టమేనని ఇండస్ట్రీ విశ్లేషకులు భావిస్తున్నారు. అదే జరిగితే, 'ఊఖ 47' చిత్రాన్ని ఏకంగా 2027 సమ్మర్ సీజన్‌కు మాత్రమే పోస్ట్‌పోన్ చేసే అవకాశాలు ఉన్నట్లు గట్టిగా ప్రచారం సాగుతోంది. అయితే ఈ గాసిప్స్ పై ప్రొడక్షన్ హౌస్ నుండి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు అలాగే ఖండించలేదు. దీంతో వెంకీ ఫ్యాన్స్ కాస్త కంగారు పడుతున్నారు. మరి ఈ క్రేజీ ప్రాజెక్ట్ అనుకున్న సమయానికే వస్తుందా లేదా లాంగ్ డిలే అవుతుందా అనేది తెలియాలంటే మేకర్స్ క్లారిటీ ఇచ్చే వరకు వేచి చూడాల్సిందే.



# షాకింగ్ ట్విస్ట్ ఇచ్చిన బోర్డ్

కోలీవుడ్ స్టార్ హీరో ఆర్య ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ పొలిటికల్ థ్రిల్లర్ మూవీ 'అనంతన్ కాడు'. జియెన్ కృష్ణకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఆర్య సరసన రెజీనా కసాండ్రా హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇందులో అచ్చుత్ కుమార్, నిఖిలా విమల్, ఇంద్రన్స్, మురళి గోపి కీలక పాత్రలో నటిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా జూన్ 25న విడుదల కాబోతుంది. ఈనేపథ్యంలో.. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన సెన్సార్ పూర్తి చేసుకుంది. అయితే, ఈ సినిమాను చూసిన సెన్సార్ బోర్డ్ సభ్యులు చిత్రానికి 'A' సర్టిఫికెట్‌ను జారీ చేశారు. అంటే ఈ సినిమా కేవలం పెద్దలు మాత్రమే చూడాలి. 18 ఏళ్ల లోపు వయసు ఉన్న పిల్లలకు థియేటర్స్‌లోకి ఎంట్రీ ఉండదు. సినిమాలో ఉన్న కొన్ని హెవీ యాక్షన్ ఎపిసోడ్స్, రొమాంటిక్ సీన్స్, ఘాటైన డైలాగ్స్, పొలిటికల్ డ్రామా తీవ్రత కారణంగానే సెన్సార్ బోర్డ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ 'A' సర్టిఫికెట్ టాక్ రావడంతో సినిమాపై మాస్ ఆడియన్స్‌లో అంచనాలు మరింత పెరిగిపోయాయి. ఇక ఈ సినిమా కథ విషయానికొస్తే.. కేరళ–తమిళనాడు సరిహద్దుల్లోని దట్టమైన అడవులు, రాజకీయాల నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. 'అనంతన్ కాడు' అనేది ఒక వివాదాస్పదమైన అటవీ ప్రాంతం. అక్కడ కొన్ని వందల కోట్ల విలువైన ప్రకృతి సంపద లేదా ఒక రహస్యం దాగి ఉంటుంది. దానిని దక్కించుకోవడానికి అధికారంలో ఉన్న కొందరు అవినీతి రాజకీయ నాయకులు, ల్యాండ్ మాఫియా ముఠాలు కుట్రలు పన్నుతుంటాయి. ఆ అడవిని అక్కడ ఉండే అమాయక ప్రజలను కాపాడే వ్యక్తి పాత్రలో ఆర్య కనిపించనున్నట్లు తెలుస్తోంది.

Edited, Printed, Published & Owned by **KOMARAJU SRINIVASULU** and Printed at **Ramu Graphics**, Shop No:5,Near Clock Tower Church Compound, Nalgonda District (T.S.), Published From: KOMARAJU SRINIVASULU, Village: Anthaiah Gudem, Post: Duppalapally, Mandal: Thipparthy-508247, Dist. Nalgonda, (T.S) **Editor: KOMARAJU SRINIVASULU. Cell: 7730032999, E-mail: flashindiadaily@gmail.com, www.flashindianews.com, RNI No. APTEL/2010/33229**